



# మన దునియా

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 253 | ఏప్రిల్ 1 బుధవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# పైసల కోసం.. రైతుకు మోసం

అయినా స్పందించని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ● కేసీఆర్ ప్రభుత్వంలో..



'రైతన్న రందిబాపాలె.. రాజును చేయాలె' ఇదే ఏకైక ఎజెండా. ఇందుకోసం వేల కోట్లు ఖర్చు చేసేందుకూ వెనుకాడలేదు. విద్యుత్తు వ్యవస్థలను పటిష్టం చేయడంలో రాజీపడలేదు. ఫలితంగా వ్యవసాయానికి పగలూరాత్రి తేడాలేకుండా 24 గంటల విద్యుత్తు అందింది. రైతులు పుట్ల కొద్దీ పంటలు పండించారు. 'మేం తెలంగాణ వడ్లు కొనలేం బాబోయ్' అంటూ కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసే పరిస్థితి వచ్చింది.

**కాంగ్రెస్ పాలనలో..**

'బదాయిలు కొట్టాలె.. బకాయిలు పెట్టాలె' అన్నట్టుగా నడుస్తున్నది. రైతులకు నాణ్య మైన, నిరంతర విద్యుత్తు అంది స్తామన్న హామీ గాల్లో కలిసింది. అధిక ధరలు ఉన్నప్పుడు బహిరంగ మార్కెట్లో విద్యుత్తు కొనుగోలు చేయవద్దని, తక్కువ ధరకు.. అది కూడా సౌర విద్యుత్తు మాత్రమే కొంటామని నిర్ణయించింది. సౌర విద్యుత్తు దొరకని సమయాల్లో కరెంట్ ఇవ్వలేమని, పొలాలు పారక పోయినా, పంటలు ఎండినా సంబంధం లేదని చేతులు దులుపుకొన్నది.

**మన దునియా,హైదరాబాద్: మార్చి 31**

హైదరాబాద్, మార్చి 31: వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన, ఉచిత విద్యుత్తు సరఫరా కాంగ్రెస్ పాలనలో ఉత్తదే అయ్యింది. సాగుకు పవర్ కట్స్ మొదలయ్యాయి. 14 గంటలకు మించి కరెంట్ అందడం లేదని అధికార వర్గాలే చెప్తున్నాయి. అనేక జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉన్నదని అంటున్నారు. మొన్నటిదాకా 16 గంటలు అందగా, ఇప్పుడది 14 గంటలకు పడిపోయిందని చెప్తున్నారు. ఇందుకు సబ్‌స్టేషన్ల లాగ్‌బుక్‌లే సాక్ష్యంగా నిలుస్తున్నాయని అంటున్నారు. కామారెడ్డి జిల్లాలోని ఓ సబ్‌స్టేషన్‌లో రాత్రి ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకే కరెంట్ సరఫరా చేస్తున్నారని, ఆ తర్వాత సింగిల్ ఫేజ్‌కు మారుస్తున్నారని పేర్కొన్నారు. కరెంట్ సరఫరాకు షెడ్యూల్ రూపొందించి ఫలానా సమయంలో త్రీఫేజ్‌కు మార్చండి, ఫలానా సమయంలో త్రీఫేజ్ తీసేయండి అంటూ ఆదేశాలిస్తున్నారని తెలిపారు. ఇలాంటి వాట్సాప్ సందేశాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మొత్తంగా కాంగ్రెస్ గద్దెనెక్కే సమయానికి 24 గంటలు అందిన కరెంటు ఇప్పుడు 14 గంటలకే పరిమితమైంది. దీన్నిబట్టి భవిష్యత్తు ఎంత దుర్భరంగా ఉంటుందో ఆలోచించుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.పీక్ అవర్స్‌లో ప్యాకప్

రాష్ట్రంలో పీక్ డిమాండ్ ఉదయం, సాయంత్రం వేళల్లో నమోదవుతున్నది. ముఖ్యంగా ఉదయం 6-9 గంటల మధ్య,

**డబ్బులు ఆదా పేరుతో ప్రభుత్వం కక్కుర్తి**

**విద్యుత్తు కొనుగోలుపై చేతులెత్తేసిన సర్కార్**

**పీక్ అవర్స్‌లో వ్యవసాయానికి కరెంట్ కోత**

**సౌర విద్యుత్తు దొరికినప్పుడే సాగుకు సరఫరా**

**లిఫ్ట్‌స్కీమ్‌ల బిల్లులు 33 వేల కోట్లు పెండింగ్**

**కనీసం 500 కోట్లయినా ఇవ్వాలని విన్నపాలు**

[redacted]


హ్యాపీ బర్త్ డే

ఆకుల అక్షయ్



Happy Birthday


## లాకర్లలోని వస్తువులను బ్యాంకులు చూడవు, రికార్డు చేయవు: నిర్మలా సీతారామన్

**మన దునియా,న్యూఢిల్లీ:మార్చి 31**

వినియోగదారులు లాకర్లలో ఉంచే విలువైన వస్తువులను బ్యాంకులు చూడలేవని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. వాటిని చూడటం లేదా రికార్డు చేయడం బ్యాంకింగ్



## హైదరాబాద్‌లోని జయలలిత నివాసం సీజ్




**మన దునియా,హైదరాబాద్, మార్చి 31:**

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ అయింది. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్‌ఎంసీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు. అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జీం4 భవనాన్ని సీజ్ చేశారు. ఈ ఇంటికి సంబంధించి 2017 నుంచి సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని సమాచారం. నిన్న(సోమవారం) జీహెచ్‌ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్

## కవిత ఇది నిజమే కదా..?!

**ఈ విషయం వాస్తవం కాదని కవిత గారే నిరూపించుకోవాలి..**

**తెలంగాణ మాజీ సహకార యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ రాజా వరప్రసాద్ రావు**

**కవిత వ్యాపారాలపై రాజా వరప్రసాద్ సంచలన వివరాలు**

**మన దునియా,న్యూఢిల్లీ:మార్చి 31**

ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఇరుక్కుని జైలు జీవితం అనుభవించిన కవిత



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# కవిత ఇది నిజమే కదా..?!

**(మొదటి పేజీ తరువాయి)**

ఇప్పుడు తెలంగాణలో సారా దందాలోకి దిగాలని భావిస్తున్నారనీ తెలంగాణ మాజీ సహకార యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ రాజా వరప్రసాద్ రావు సంచల వ్యాఖ్యలు చేశారు.ఆయన విడుదల చేసిన పత్రిక ప్రకటన ఈ విధంగా ఉంది..త్వరలో హైదరాబాద్‌లో ప్రభుత్వం ఇవ్వనున్న మైక్రో బ్రూవరీ లైసెన్సుల కోసం ఇప్పటికే తన వారితో అప్లికేషన్లు వేయించి, దాదాపు 10 మైక్రో బ్రూవరీలు హైదరాబాద్ నగరంలో కవిత భాగస్వామ్యంతో ప్రారంభం కానున్నాయి. కవిత పీఏ శరత్ రావు కనుసన్నల్లో, కవితకు సన్నిహితులు అజయ్ రావు, అజిత్ రావు, ప్రశాంత్ కుమార్ తదితరులకు చెందిన కంపెనీల ద్వారా ఇప్పటికే ప్రభుత్వానికి అప్లికేషన్ల సమర్పణ పూర్తి కాగా, వాటికి అప్రూవల్స్ కోసం కవిత ఇప్పటికే ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు పూర్తి చేశారు. అసెంబ్లీ సమావేశాలు పూర్తి కాగానే లైసెన్స్ మంజూరు సైతం ప్రారంభం కానుంది. పైన తెలిపిన వ్యక్తులకు లైసెన్సులు రాగానే కవిత తన పీఏ శరత్ మరియు మరో ఇద్దరు సిబ్బంది ద్వారా ఈ భాగస్వామ్యం తీసుకోనున్నారు.ఇప్పటికే పైన వ్యక్తుల పేర్ల మీద నడుస్తున్న మద్యం వ్యాపారం కవిత చేతితోనే ఉండగా ఇపుడు కొత్తగా మైక్రో బ్రూవరీస్ సైతం వారి పేరుతో కవిత చేతిలోకి రానున్నాయి.!!! (నాకున్న విశ్వసనీయ వర్గాల ద్వారా అందిన సమాచారం) అంటూ మీడియాకు ఈ వివరాలను వెల్లడించారు..

# హైదరాబాద్‌లోని జయలలిత నివాసం సీజ్

**(మొదటి పేజీ తరువాయి)**

ఆధ్వర్యంలో సిబ్బంది జయలలిత ఇంటిని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని, ఆ రాయితీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జయలలితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి రెసిడెన్షియల్‌గా మార్చాలని జీహెచ్ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్ జయకుమార్ గతంలో కోరారు..

## లాకర్లలోని వస్తువులను బ్యాంకులు చూడవు, రికార్డు చేయవు: నిర్మలా సీతారామన్

**(మొదటి పేజీ తరువాయి)**

నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని అన్నారు. బ్యాంకు లాకర్లలో భద్రపరిచిన విలువైన వస్తువుల బీమా కవరేజీ అంశంపై ఆమె మాట్లాడారు. వస్తువుల ఆధారంగా బీమా కవరేజీ ఉంటుందనే వాదనను ఆమె తోసిపుచ్చారు.ఆర్బీఐ నిబంధనల ప్రకారం దొంగతనం, అగ్నిప్రమాదం, బ్యాంకుల్లో మోసాలు వంటి సందర్భాల్లో నష్టం వాటిల్లితే పరిహారం అందిస్తాయని అన్నారు. లాకర్ వార్షిక అద్దెకు 100 రెట్లు పరిహారాన్ని బ్యాంకులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. కానీ లాకర్లలోని వస్తువులను బ్యాంకులు తనిఖీ చేయలేవు కాబట్టి విలువ ఆధారంగా పరిహారం చెల్లించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి బీమా కవరేజీకి సంబంధించి కొత్త ప్రతిపాదనలేవీ పరిశీలనలో లేవని స్పష్టం చేశారు.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘన... టీవీకే అధినేత విజయ్‌పై ఈసీ కేసు

ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారంటూ ప్రముఖ నటుడు, టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్‌పై ఎన్నికల సంఘం కేసు నమోదు చేసింది. ఒక బహిరంగసభలో ఎన్నికల నిబంధనలను అతిక్రమించారని ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పెరవల్లూర్ పోలీస్ స్టేషన్‌లో ఈకేసు నమోదైంది.బీఎన్ఎస్ 2023, 126(2), బీఎన్ఎస్ సెక్షన్ 189 (2), 223 బీఎన్ఎస్ 3(ఏ) మరియు 3(5) ల కింద పెరవల్లూర్ పోలీసులు కేసులు నమోదు చేశారు. తమిళనాడులో వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీవీకే అధినేత విజయ్ రాష్ట్రమంతా విస్తృతంగా పర్యటిస్తున్నారు.ఇటీవల ఒక బహిరంగ సభ సందర్భంగా నిబంధనలను ఉల్లంఘించినట్లు ఈసీ ఆరోపించింది. అధికారుల అనుమతి లేకుండా సభలో ఏకంగా 30 లౌడ్ స్పీకర్లు ఉపయోగించారని, అలాగే 5,000 మందికి మించి ప్రజలు సభకు హాజరయ్యారని, దీనితో ప్రజలకు అసౌకర్యం కలిగించారని ఆరోపిస్తూ ఈసీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.అలాగే, రోడ్లు బ్లాక్ చేయడం, అంబులెన్స్‌కు దారి ఇవ్వకపోవడం, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం వంటి అంశాల్ని కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో విజయ్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. విజయ్‌తోపాటు సభకు హాజరైన పార్టీ కార్యకర్తల్ని కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చారు.



# పైసల కోసం.. రైతుకు మోసం

**(మొదటి పేజీ తరువాయి)**

సాయంత్రం 6–9 గంటల మధ్య గరిష్ఠ డిమాండ్ నమోదవుతున్నది. ఈ సమయంలో చాలా ప్రాంతాల్లో త్రీఫేజ్ విద్యుత్తు ఇవ్వడంలేదు. వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో ఉదయం 7–8 గంటల ప్రాంతంలో త్రీఫేజ్ కరెంట్ కట్ చేస్తున్నారని స్థానికులు చెప్తున్నారు. సాయంత్రం 4:30 గంటల నుంచి 5 గంటల ప్రాంతంలో త్రీఫేజ్ కరెంట్ కట్ చేస్తున్నారని మండిపడుతున్నారు. ఈ సయమంలో త్రీ ఫేజ్ కరెంట్ ఇవ్వాల్సి వస్తే.. బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కరెంట్ కొనుగోలు చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. కాబట్టే పీక్ సమయంలో త్రీఫేజ్ విద్యుత్తు ఇవ్వడంలేదని అభిప్రాయపడుతున్నారు. ఈ ఏడాది యాసంగి ఆరంభం నుంచీ వ్యవసాయ రంగానికి పగటిపూటే విద్యుత్తు ఇస్తున్నారని, రాత్రిపూట కోత పెడుతున్నారని రైతులు చెప్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో సోలార్ విద్యుత్తు అందుబాటులో ఉన్నప్పుడే త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేస్తున్నారని సమాచారం. అంటే పొలాలు ఎండినా, రైతన్న అల్లాడుతున్నా తమకు అనవసరమని, డబ్బులు ఆదా చేయడం, ఖర్చులు తగ్గించుకోవడమే ముఖ్యమన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని నిపుణులు మండిపడుతున్నారు. గతంలో కేసీఆర్ సర్కార్ పీక్ సమయంలో యూనిట్‌కు ఎంతైనా వెచ్చించి బహిరంగ మార్కెట్లో ఎక్కడ దొరికినా కరెంట్ కొనుగోలు చేసి రైతాంగానికి అందించిందని గుర్తుచేస్తున్నారు. కోతల్లేని నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసిందని, పవర్ బ్యాంకింగ్ (స్వాపింగ్) విధానంలో మన దగ్గర ఉత్పత్తి అయిన విద్యుత్తును ఇతర రాష్ట్రాలకు ఇచ్చి, మనకు అవసరమున్నప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి తీసుకునే విధానాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ పాలనలో కోతలు మొదలయ్యాయని విమర్శిస్తున్నారు.

**బకాయిలతో సరఫరా బంద్**

రాష్ట్రంలో సాగునీటిపారుదలశాఖ పలు మేజ ర్ ప్రాజెక్టులు చేపట్టింది. లిఫ్ట్ స్కీమ్‌లు ఏర్పా టు చేసింది. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, దేవాదుల, కల్వకుర్తి, రాజీవ్‌భీమా, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్, గూడెం ఇలా మొత్తంగా 111కు పైగా మేజర్ పంపింగ్ స్టేషన్లు, దాదాపు 617 ఐడీసీ లిఫ్ట్ స్కీమ్‌లు కొనసాగుతున్నాయి. ఆయకట్టుకు నీరందించడంలో ఆయా ప్రాజెక్టులదీ కీలకపాత్ర. ఆయా పంప్‌హౌస్‌ల నిర్వహణకు ట్రాన్స్ కో ప్రత్యేకంగా సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసింది. ట్రాన్స్‌మిషన్ లైన్లు నెలకొల్పింది. ఆయా ప్రాజెక్టులకు విద్యుత్తు సరఫరా బిల్లులే దాదాపు రూ.27,027 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. అదీగాక పంపింగ్ స్టేషన్ల ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్‌కు సంబంధించి రూ.1,745 కోట్ల బకాయిలున్నాయి. ఇవీగాక ఇప్పటికే పూర్తయిన లిఫ్ట్ స్కీమ్‌లకు సంబంధించి పనులకు రూ.863.51కోట్లు, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పలు ప్రాజెక్టులకు సంబంధించి పంప్‌హౌస్‌ల నిర్మాణం, కరెంటు సరఫరా కోసం రూ.3,900.81కోట్లు, మొత్తంగా రూ.4,764.32 కోట్లు ప్రభుత్వం బకాయి పడింది. మొత్తంగా అన్నీ కలిపి రూ.33,653 కోట్ల నిధులను ట్రాన్స్‌కోకు ఇరిగేషన్‌శాఖ చెల్లించాల్సి ఉన్నది. అందులో అత్యవసరంగా కనీ సం రూ.500 కోట్లయినా చెల్లించాలని ట్రాన్స్ కో సుదీర్ఘకాలంగా ఇరిగేషన్ శాఖకు, ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నది. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పెడచెవిన పెడుతూ వస్తున్నది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రాన్స్‌కో 24 గంటల కరెంట్ సరఫరా నిలిపివేసింది. పగటిపూట మాత్రమే కరెంటును ఇవ్వగలమని తేల్చి చెప్పింది. బకాయి బిల్లులను చెల్లిస్తే తప్ప కరెంటు ఇవ్వబోమని ఇరిగేషన్‌శాఖకు తెగేసి చెప్పింది.

**నీరున్నా పంపింగ్‌కు దారేది?**

గోదావరి బేసిన్‌లో సమ్మక్కసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, అన్నపూర్ణ, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ జలాశయాల్లో, కృష్ణా బేసిన్‌లోనూ జూరాల, శ్రీశైలం, సాగర్‌తోపాటు అన్ని మీడియం ప్రాజెక్టుల్లో ఆశించిన స్థాయిలో నీటినిల్వలు ఉన్నాయి. ఆయా జలాశయాల ఆధారంగా పలు లిఫ్ట్ పథకాలు కొనసాగుతున్నాయి. కానీ ప్రస్తుతం ఆయా లిఫ్ట్ పథకాలను వినియోగించని, నీటి ఎత్తిపోతలను కొనసాగించలేని దుస్థితి నెలకొన్నది. ట్రాన్స్‌కో పగటి పూట కరెంటును నిలిపివేయడమే అందుకు కారణం. దేవాదుల పథకానికీ ఇదే పరిస్థితి. రిజర్వాయర్లలో నీరున్నా కూడా సరఫరా చేయలేకపోతున్నామని అధికారులు వాపోతున్నారు. జిల్లాకు చెందిన మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకున్నా కేవలం పగటి పూట, అది కూడా కొన్ని గంటలు మాత్రమే కరెంటు సరఫరా చేస్తున్నది. ఫలితంగా డిమాండ్ మేరకు, పంప్‌హౌస్‌ల సామర్థ్యం మేరకు నీటిని ఎత్తిపోయలేని పరిస్థితి ఏర్పడింది. వెరసి కీలకదశలో సాగునీరందక పంటలు ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించినా కూడా కరెంటు సరఫరాకు ససేమిరా అంటున్నారని ఇంజినీర్లు నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులు సంప్రదించినా ఫలితం లేకుండా పోయిందని సమాచారం. ప్రభుత్వ స్థాయిలోనే నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఇంజినీర్లు స్పష్టం చేస్తున్నారు.

**పగటిపూటే పంపులు నడుపండి**

రాష్ట్రంలోని ఎత్తిపోతల పథకాలకు 24 గంటల కరెంట్ ఇవ్వలేమని ప్రభుత్వం చేతులెత్తేసింది. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు పగటిపూటే విద్యుత్తునిస్తాం.. అప్పుడే నడుపుకోవాలంటూ ఇటీవలే స్పష్టంచేసింది. ఈ మేరకు నీటిపారుదల శాఖకు ట్రాన్స్‌కో లేఖ రాసింది. 'ఇరిగేషన్‌శాఖకు 24 గంటల కరెంట్ ఇవ్వాలంటున్నారు. అలా ఇవ్వాలంటే మేం విద్యుత్తు ఎక్స్చేంజ్‌లో అధిక ధరకు కొనుగోలు చేయాలి. దీంతో మేం మోయలేనంత ఆర్థిక భారం పడుతున్నది. అదీగాక విద్యుత్తు బిల్లులు రూ.33,653 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే రూ.813 కోట్ల చెల్లింపునకు టోకెన్ ఆర్థికశాఖలో పెండింగ్‌లో ఉన్నది. ఇదే విషయంపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదు. మరోవైపు పగటి పూట సౌర విద్యుత్తు చౌకగా లభిస్తుంది. కాబట్టి మీరు అడిగినట్టు 24 గంటల కరెంట్ ఇవ్వలేం. పగటిపూట సోలార్ విద్యుత్తు లభ్యమయ్యే సమయంలోనే ఇస్తాం' అంటూ ఇరిగేషన్‌శాఖ ఈఎన్సీకి ట్రాన్స్‌కో లేఖ రాసింది. వ్యవసాయ రంగానికి కూడా పగటిపూటే విద్యుత్తునందిస్తున్నారని, రాత్రిపూట పీక్ డిమాండ్ సమయాల్లో కోత పెడుతున్నారని అధికారులు చెప్తున్నారు.

**కేసీఆర్ పాలనలో రారాజు**

2014లో రాష్ట్ర ఆవిర్భావ సమయానికి వ్యవసాయ రంగం, విద్యుత్తు రంగం సంక్షోభంలో ఉండగా, కేసీఆర్ ప్రభుత్వం సవాల్‌గా స్వీకరించింది. మూడున్నరేండ్లల్లోనే రాష్ట్రం మొత్తం 24 గంటల కరెంట్ సరఫరా చేసింది. దేశంలో వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇచ్చిన ఒకే ఒక్క రాష్ట్రంగా తెలంగాణ ఖ్యాతికెక్కింది. ఏటా ఉచిత విద్యుత్తు సబ్సిడీ కింద రూ.11,500 కోట్లను డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు అందించింది. 2014లో ఉచిత వ్యవసాయ కనెక్షన్ల సంఖ్య 19.03 లక్షలు మాత్రమే ఉండగా, 2023 కల్లా ఈ కనెక్షన్ల సంఖ్య 27.49 లక్షలకు చేరింది. అయినా ఏ మాత్రం వెనుకంజ వేయకుండా నాణ్యమైన విద్యుత్తు అందించింది. రైతాంగంలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది.

# కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారు: ప్రధాని

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన, భౌగోళిక రాజకీయ సవాళ్లు నెలకొన్నప్పటికీ, భారతదేశం స్థిరంగా ఉందని స్పష్టం చేశారు. మంగళవారం గుజరాత్‌లోని వావ్–థరాడ్‌లో రూ.19,800 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ ఐక్యతను దెబ్బతీస్తూ, కాంగ్రెస్ వదంతులను ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారని మండిపడ్డారు.పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు, యుద్ధ పరిస్థితుల కారణంగా ప్రపంచ ఇంధన సరఫరాపై తీవ్ర ప్రభావం పడుతోందని మోదీ అన్నారు. "ప్రపంచంలోని ఎన్నో దేశాలు అస్థిరతను ఎదుర్కొంటున్నాయి. డీజిల్, పెట్రోల్, గ్యాస్ సమస్యలతో సతమతమవుతున్నాయి. అయితే, మన విజయవంతమైన విదేశాంగ విధానం, ప్రజల ఐక్యత వల్ల భారత్ ఈ పరిస్థితులను అదుపులో ఉంచగలిగింది" అని ఆయన వివరించారు. చిన్న దేశాల నుంచి అగ్రరాజ్యాల వరకు ఇంధన ధరలు 10 నుంచి 25 శాతం పెరిగాయని, కానీ భారత్ మాత్రం ఆ భారాన్ని ప్రజలపై పడనీయడం లేదని తెలిపారు.ఈ వాస్తవాలను కాంగ్రెస్ చూడలేకపోతోందని మోదీ విమర్శించారు. "దేశానికి ఐక్యత అవసరమైన ఈ సమయంలో కొందరు రాజకీయాలు చేస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ ముందుంది. ధైర్యం చెప్పాల్సిన చోట భయాన్ని, వదంతులను వ్యాపింపజేస్తున్నారు. రాజకీయ రాబందుల్లా దేశంలో గందరగోళం కోసం ఎదురుచూస్తూ, ఎన్నికల లబ్ధి పొందాలని చూస్తున్నారు" అని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. ఇంధన ధరల విషయంలోనూ ప్రజలను క్యూలలో నిలబెట్టి లబ్ధి పొందాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు.ఈ సందర్భంగా డీసా ఎయిర్‌బేస్‌ను ప్రారంభించడంపై మోదీ సంతోషం వ్యక్తం చేశారు. "ఈ ఎయిర్‌బేస్ అంతర్జాతీయ సరిహద్దుకు కేవలం 130 కిలోమీటర్ల దూరంలో ఉంది. దేశ భద్రతకు ఇది చాలా కీలకం" అని ఆయన పేర్కొన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఈ ప్రాజెక్టుకు భూసేకరణ జరిగిందని గుర్తుచేశారు. "అప్పుడు ఢిల్లీలో అధికారంలో ఉన్నవారికి గుజరాత్‌పై ఎందుకో ద్వేషం. ఏళ్ల తరబడి ఫైళ్లను తొక్కిపెట్టి ప్రాజెక్టును అడ్డుకున్నారు. మీరు నన్ను ఢిల్లీకి పంపిన తర్వాత ఆ ఫైళ్లను బయటకు తీసి, ఈ ఎయిర్‌బేస్‌ను పూర్తి చేశాను" అని మోదీ తెలిపారు. ఈ ఆలస్యానికి కాంగ్రెస్ వైఖరే కారణమని, దేశ భద్రత విషయంలో వారి ప్రవర్తనను జాతి ఎప్పటికీ క్షమించదని అన్నారు.ఇటీవల ఢిల్లీలో జరిగిన గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రపంచ దేశాలు భారత్‌ను ప్రశంసిస్తుంటే, కాంగ్రెస్ నేతలు మాత్రం దేశ ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూశారని మోదీ ఆరోపించారు. భారత్‌కు వ్యతిరేకంగా మాట్లాడే శక్తుల మాదిరిగా కాంగ్రెస్ మాట్లాడుతోందని విమర్శించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో చూపిన ఐక్యతను ఇప్పుడు కూడా ప్రదర్శించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉత్తర గుజరాత్ అభివృద్ధికి దోహదపడే ఈ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం, దేశీయ, అంతర్జాతీయ సవాళ్లను భారత్ ఎలా ఎదుర్కొంటుందో చెప్పడానికి నిదర్శనమని ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఏప్రిల్ | బుధవారం | 1 | 2026



# మహాలక్ష్మి పథకంతో ఆర్థిక స్వావలంబన

**జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ స్నేహ శబరీష్**

**మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో రాష్ట్రంలో 10 వేల కోట్లు మహిళలు చార్జీలు ఆదా చేసిన సందర్భంగా వేడుకలు**

**మన దునియా,మహబూబాబాద్,మార్చి 31**

ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని, ఆర్థిక స్వావలంబనకు ఉపయోగ పడుతుందని కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి రెండేండ్లకుపైగా పూర్తి అయి 290 కోట్ల ప్రయాణాలు మహిళలు చేయగా, రూ.10 వేల కోట్లు ఆదా చేసిన సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో ఆర్టీసీ అధికారులు, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు నిర్వహించగా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా హాజరై పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల సేవలు నిత్యం వినియోగించుకుంటున్న పలువురు మహిళలు తమ అభిప్రాయాలు వెల్లడించారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. మహిళల ఆర్థిక స్వావలంబనతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలు, సంక్షేమ ఫలాలు వారి పేరిట, వారికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు డిసెంబర్ 9వ తేదీ 2023 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు.మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణంతో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు డబ్బులు ఆదా చేసుకొని, వాటిని పిల్లల చదువు, స్వయం ఉపాధి, పొదుపు వైపు మళ్లిస్తున్నారని తెలిపారు. మహిళల ఆర్థిక ప్రగతికి ఈ పథకం దోహదం



చేస్తుందని, బస్సుల్లో మహిళల భద్రతకు భరోసా ఇస్తుందని పేర్కొన్నారు.పలు ప్రభుత్వ పథకాలు మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశామని తెలిపారు. చీరలు మన సంస్కృతికి నిదర్శనమని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మతు పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు.సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. బ్యాంక్ లింకేజ్ రుణాలు, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని కలెక్టర్ వివరించారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, డీఆర్డీఓ మధుసూదనరాజు,మెప్మా అధికారి విజయ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధం కోసం అమానుషం... భార్య, ఇద్దరు కుమారులను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన భర్త

**మన దునియా,హైదరాబాద్: మార్చి 31**

హైదరాబాద్ నగరంలోని మూసాపేట పరిసర ప్రాంతంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని భావించి కట్టుకున్న భార్యతో పాటు ఇద్దరు చిన్న కుమారులను హత్య చేసి, అనంతరం ఆ ఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించిన దారుణ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండాకు చెందిన బోడ స్రవంతి--ప్రవీణ్ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. బోడ ప్రవీణ్, అదే తండాకు చెందిన బానోతు బద్రి--బిఖ్యా దంపతుల రెండో కుమార్తె స్రవంతిని ప్రేమ వివాహం చేసుకున్నారు. దాదాపు 14 సంవత్సరాల పాటు వారి దాంపత్య జీవితం సజావుగా సాగినప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా ప్రవీణ్ మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని భార్యను చిత్రహింసలకు గురి చేస్తున్నట్లు సమాచారం.ఇదే క్రమంలో ఆ మహిళను రెండో వివాహం చేసుకున్న ప్రవీణ్, భార్యతో తరచూ గొడవలు పడుతూ దూరంగా ఉండేవాడు. కుటుంబ పెద్దలు పలుమార్లు పంచాయతీ నిర్వహించినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. రెండు రోజుల క్రితం నర్సంపేట ప్రాంతంలో మరోసారి పంచాయతీ జరగగా, ఇకముందు ఎలాంటి సంఘటనలు జరిగినా పూర్తి బాధ్యత తనదేనని ఒప్పుకొని, బాండ్ పేపర్ రాసి భార్యను తనతో తీసుకెళ్లాడు.అయితే ఇదంతా ముందే పథకం ప్రకారమే జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం హైదరాబాద్‌కు వెళ్లిన అనంతరం, మంగళవారం రాత్రి భార్యను చిత్రహింసలకు గురిచేసి, బిర్యానీలో విషం కలిపి ఇద్దరు కుమారులతో పాటు భార్యను



హత్య చేసినట్లు ప్రాథమిక సమాచారం. అనంతరం వారిని ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అరెరె నాన్‌వెజ్ లవర్స్‌కు ఎంత కష్టం.. ఇంకా కొన్ని గంటల్లో చికెన్ షాప్స్ అన్నీ బంద్..

**మన దునియా,హైదరాబాద్: మార్చి 31**

నాన్-వెజ్ ప్రియులకు ఇది నిజంగా చేదు వార్తే.. తెలంగాణలో చాలా మందిక చికెన్ ముక్క లేనిదే ముద్ద దిగదు. అయితే ఏప్రిల్ 1 నుంచి చికెన్ షాపులు మూతపడనున్నాయి. చికెన్ షాపుల యజమానులు తీసుకున్న ఈ సంచలన నిర్ణయం ఇప్పుడు బిర్యానీ లవర్స్‌ను టెన్షన్‌లో పడేస్తోంది. అసలు ఈ బంద్ వెనుక ఉన్న అసలు కారణాలు ఏంటో తెలుసుకుందాం..ఏప్రిల్ నెల వస్తుందంటే సాధారణంగా ఏప్రిల్ ఫూల్ జోకులు గుర్తుకు వస్తాయి. కానీ ఈ ఏడాది తెలంగాణలోని నాన్ వెజ్ ప్రియులకు మాత్రం ఇది అస్సలు జోక్ కాదు. చికెన్ షాపుల యజమానుల అసోసియేషన్ తీసుకున్న సంచలన నిర్ణయంతో ఏప్రిల్ 1 నుండి రాష్ట్రవ్యాప్తంగా చికెన్ సెంటర్లు మూతపడనున్నాయి. చికెన్ షాపుల నిర్వహణ భారంగా మారిందని, తమకు వచ్చే మార్జిన్ అస్సలు సరిపోవడం లేదని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కిలో చికెన్‌పై రూ.30 నుండి రూ.35 వరకు లాభం మిగిలేది. కానీ ప్రస్తుతం పెరిగిన ధరల వల్ల అన్ని ఖర్చులు పోను కేవలం రూ.5 నుండి రూ.6 మాత్రమే మిగులుతోందని వారు వాపోతున్నారు. షాపుల అద్దెలు, కరెంట్ బిల్లులు, పనివారి జీతాలు, మున్సిపాలిటీ నీటి ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. లాభాలన్నీ పెద్ద పౌల్ట్రీ కంపెనీలకే వెళ్తున్నాయని, రిటైల్ వ్యాపారులను ఆదుకోవడానికి మార్జిన్ పెంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

మార్జిన్ లెక్కలు ఇలా ఉన్నాయి..

సాధారణంగా ఒక కిలో బతికున్న కోడి ధర రూ.120 అనుకుంటే.. దానిని కట్ చేసిన తర్వాత వచ్చే మాంసం సుమారు 750 గ్రాములు మాత్రమే ఉంటుంది. దీనివల్ల కిలో చికెన్ ధర అప్పటికప్పుడే రూ.160కి చేరుతుంది. దీనిని కస్టమర్‌కు రూ. 200కి అమ్మినప్పుడు రూ. 40 లాభం కనిపిస్తుంది. కానీ ఇందులో.. షాపు రెంట్, కరెంట్ బిల్లు, కూలీల జీతాలు వేస్టేజ్, అమ్ముడుపోని స్టాక్..వంటివి తీసేస్తే తమకు మిగిలేది చాలా తక్కువ అని షాపు ఓనర్లు చెబుతున్నారు. మరోవైపు పౌల్ట్రీ కంపెనీలు తమ ఫీడ్, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు పెరిగాయని చెబుతుండడ గమనార్హం.

**సామాన్యుడిపై ప్రభావం:**

మటన్ కూడా భారమే చికెన్ షాపులు మూతపడితే దాని ప్రభావం కేవలం ఇళ్లకే పరిమితం కాదు. హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్డు పక్కన ఉండే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కూడా చికెన్ ఐటమ్స్ అందించలేని పరిస్థితి ఏర్పడుతుంది. చికెన్ లేకపోతే మటన్ తిందాం అనుకునే వారికి ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పటికే కిలో మటన్ ధర సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోవడంతో ఇప్పుడు చికెన్ కూడా దొరకకపోతే నాన్ వెజ్ ప్రియుల పరిస్థితి అడకత్తెరలో పోకచెక్కలా మారనుంది.

**ఆర్థిక వ్యవస్థపై దెబ్బ:**

ఒక్క హైదరాబాద్‌లోనే దాదాపు 8,000 నుండి 10,000 వరకు చికెన్ షాపులు ఉన్నాయి. ఈ రంగంపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో కుటుంబాలు ఆధారపడి బతుకుతున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు, షాపు యజమానుల మధ్య ఈ ధరల యుద్ధం త్వరగా ముగియకపోతే, మార్కెట్ తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది.




# కేంద్ర నిధులు పంచాయతీలకు అందట్లేదు

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

**మన దునియా,హైదరాబాద్, మార్చి 31**



పదిహేనవ ఆర్థిక సంఘం ద్వారా పంచాయతీల కోసం కేంద్రం విడుదల చేసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని ముందు నుంచే బీజేపీ చెబుతోందని ఆ పార్టీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అన్నారు.బి 15వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రాలకు విడుదల చేసిన నిధులను దారి మళ్లించకుండా వెంటనే గ్రామపంచాయతీలకు విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం జేఏసీ సోమవారం చలో అసెంబ్లీ నిర్వహించింది. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును కలిసి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా రాంచందర్‌రావు మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదల చేసిన సుమారు రూ. 640 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు చేరకుండా దారి మళ్లిస్తోందని తెలిపారు. కేంద్రం విడుదల చేసిన నిధులను దారి మళ్లించకుండా వెంటనే పంచాయతీలకు విడుదల చేయాలని సీఎంను కోరారు.

# బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**జాతీయ ఓబీసీ సెమినార్‌లో తెలుగు ఎంపీలు**

**మన దునియా,న్యూఢిల్లీ,మార్చి 31**



దేశానికి స్వాతంత్ర్యం లభించి 78 ఏళ్లు గడిచినా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో సరైన వాటా దక్కలేదని, గత పాలకులు బీసీలకు అన్యాయం చేశారని తెలుగు రాష్ట్రాల ఎంపీలు ఆవేదన వ్యక్తం చేశారు.బి ఇప్పటికైనా ఎన్డీయే ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయాలని.. పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సోమవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేతలు ర్యాగ అరుణ్‌కుమార్, గుజ్జ సత్యం, నీల వెంకటేశ్ అధ్వర్యంలో ఏపీ/తెలంగాణభవన్‌లోని అంబేద్కర్ ఆడిటోరియం లో జాతీయ ఓబీసీ సెమినార్‌ను నిర్వహించారు. తెలుగు ఎంపీలు ఆర్.కృష్ణయ్య, బీకే పార్థసారథి, వద్దిరాజు రవిచంద్ర, బీద మస్తాన్‌రావు, కలిశెట్టి అప్పలనాయుడు, బస్తీపాటి నాగరాజు, అంబికా లక్ష్మీనారాయణ, పాక సత్యనారాయణ, మాజీ ఎంపీ వీహెచ్ హనుమంతరావు, టీడీపీ అధికార ప్రతినిధి దాసరి శ్యామ్‌చంద్రశేషు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలో ప్రధానిని కలిసి బీసీలకు అన్ని రంగాల్లో రాజ్యాంగబద్ధ హక్కులు కల్పించాలని కోరతామన్నారు. రాజకీయంగా అత్యంత బలీయం గా ఉన్న ప్రధాని మోదీ హయాంలో బీసీలకు న్యాయం జరగకపోతే భవిష్యత్తులో ఇంకెవరూ న్యాయం చేయలేరన్నారు. బీసీలకు రూ.2 లక్షల కోట్లతో ప్రత్యేక పథకం ఏర్పాటు చేయాలని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను జనాభా ప్రకారం ఇచ్చేందుకు రాజ్యాంగాన్ని సవరించాలని డిమాండ్ చేశారు.

# కరెంట్ షాక్‌తో కార్మికుడు మృతి

**మన దునియా,హనుమకొండ: మార్చి 31**




గ్రేటర్ వరంగల్ ఎన్పీడీసీఎల్ పరిధిలో విషాద ఘటన చోటుచేసుకుంది. హనుమకొండ యాదవ నగర్ యూనిట్‌లో క్యాజువల్ కట్టర్‌గా పనిచేస్తున్న గాదె పున్నం చంద్ర కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాడు.వివరాల ప్రకారం, సోమవారం హనుమకొండ గుండ్లసింగారం బీసీ కాలనీ వద్ద మరమ్మతుల పనులు నిర్వహిస్తుండగా, విద్యుత్ సరఫరా కొనసాగుతుండగానే పున్నం చంద్రను పోల్ ఎక్కించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో కరెంట్ షాక్ తగలడంతో అతను కిందపడిపోయి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.అతడిని వెంటనే నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదానికి సంబంధించి విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణమని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు, నక్కలగుట్టలోని విద్యుత్ భవన్ ముందు మృతదేహంతో ఆందోళనకు దిగారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి తక్షణ పరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు.

# ఈదురుగాలులతో ములుగులో భారీ వర్షం -- చెట్లు కూలి కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్

**మన దునియా,ములుగు,మార్చి 30**

ములుగు జిల్లాలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఏటూరునాగారం -- తాడ్వాయి మధ్య ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కారణంగా రోడ్లపై పెద్ద పెద్ద చెట్లు కూలిపోయాయి. దీంతో రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని జేసీపీ సహాయంతో రోడ్డుపై పడిపోయిన చెట్లను తొలగించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్రమంగా పునరుద్ధరించారు.ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వాతావరణం మార్పులు చోటుచేసుకుంటున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా హైదరాబాద్ సహా కొన్ని ప్రాంతాల్లో ఈ రోజు రాత్రి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## భక్తిశ్రద్ధలతో కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరిన అంజన్న స్వాములు!!

**ఖానాపూర్ ఆర్సి మన దునియా ప్రతినిధి శరత్ )మార్చి: 31.**





మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కామన్ పల్లి మరియు దేవునిగూడ గ్రామాల నుండి 16 మంది హనుమాన్ దీక్షాధారులు మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టుకు పాదయాత్రగా బయలుదేరారు.?గత కొన్ని రోజులుగా కఠినమైన నియమాలతో హనుమాన్ దీక్షలు చేపట్టిన స్వాములు,ఈరోజు ఉదయం గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామస్తులు,కుటుంబ సభ్యుల సమక్షంలో 'జై బోలో హనుమాన్..జై జై కొండగట్టు అంజన్న' అంటూ ఆకాశం మిన్నంటేలా జై నినాదాలు చేస్తూ తమ పాదయాత్రను ప్రారంభించారు.?ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ..ప్రతి ఏటా ఆంజనేయ స్వామి అనుగ్రహం కోసం ఈ పాదయాత్ర చేపడుతున్నామని,సుమారు వంద కిలోమీటర్ల మేర సాగే ఈ యాత్రలో అంజన్న నామస్మరణే తమకు తోడుగా ఉంటుందని తెలిపారు.ఈ పాదయాత్రలో పాల్గొన్న స్వాములకు గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు పలికారు.మార్గమధ్యలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా గ్రామ పెద్దలు మరియు యువకులు తగిన ఏర్పాట్లు చేశారు.?ఈ కార్యక్రమంలో కామన్ పల్లి,దేవునిగూడ గ్రామాల దీక్షాధారులు భానుప్రసాద్, సాయి, మారుతి, శాంతి, అనిల్,శివ, సాయి, మధుకర్,బద్దెష్,సాయి శివ,హరీష్,అంజి,మల్లికార్జున్,ప్రసాద్,అరుణ్,మహేష్,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు 247.94 కోట్ల నిధులు!

**మన దునియా,హైదరాబాద్:మార్చి 31**




తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. రాష్ట్రంలోని గ్రామాలకు ప్రత్యేక గ్రాంట్లు విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ఆరు రాష్ట్రాలకు కేంద్రం రూ.1500 కోట్లకుపైగా గ్రాంట్లు రిలీజ్ చేసింది. ఇందులో తెలంగాణలోని పంచాయతీ రాజ్ సంస్థలకు రూ.247.94 కోట్ల అన్ టైడ్ గ్రాంట్స్ కేటాయించారు. ఈ నిధులు రాష్ట్రంలోని గ్రామ పంచాయితీలకు ఉపయోగించనున్నారు. గ్రామాల్లో రోడ్లు, నీళ్లు, విద్యుత్, పారిశుధ్యం లాంటి మౌలిక సదుపా యాలు ఆ నిధులతో కల్పించనున్నారు. రాష్ట్రంలోని 12600 గ్రామ పంచాయతీలకు వీటిని వినియోగించనున్నారు. కేంద్రం కొత్త నిబంధన ఉద్యోగుల జీతాలకు కాకుండా పంచాయతీల్లో అభివృద్ధి పనులకు మాత్రమే ఈ నిధులు ఉపయోగించాలని కేంద్రం నిబంధన విధించింది. ఆ నిధులతో గ్రామాల్లో అభి వృద్ధి పనులు పరుగులు పెట్టనున్నాయి. గ్రాంట్ల విడుదలకు సంబంధించి కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధిం చి తొలి విడత గ్రాంట్స్‌ను ఇప్పుడు విడుదల చేసింది. ఈ గ్రాంట్స్‌ను గ్రామ సభ ఆమోదంతో ఖర్చు చేయా ల్సి ఉంటుంది. మురుగు కాల్వల మరమ్మత్తులు, రోడ్ల నిర్మాణం, వీధి దీపాలు ఏర్పాటు, శ్మసాన వాటికల నిర్మాణం వంటి పనులకు ఉపయోగించ నున్నారు. సిబ్బంది జీతా లు, ఆఫీసుల ఖర్చులకు వీటిని ఉపయోగించకూ డదు. ఈ నిధులను కేంద్రం నేరుగా స్థానిక సంస్థల అకౌంట్లలో జమ చేయనుంది.

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

**మన దునియా కరీంనగర్,మార్చి 31**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు ఇచ్చింది. కౌశిక్ రెడ్డితో పాటు మరో 20 మందికి సీఐడీ అధికారులు నోటీసులు అందజేశారు. ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. జనవరి 29న సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా హుజురాబాద్‌లో కౌశిక్ రెడ్డి హంగామా చేసిన విషయం తెలిసిందే. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. దీంతో కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. హుజురాబాద్‌లో నమోదైన కేసును ప్రభుత్వం సీఐడీకి బదిలీ చేసింది. ఈ కేసుపై సీఐడీ అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు నోటీసులు ఇచ్చిన సీఐడీ.. ఏప్రిల్ 4న హైదరాబాద్ లక్డీకాపూల్‌లో ఉన్న సీఐడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాల్సిందిగా స్పష్టంగా పేర్కొంది.సమ్మక్క-సాలరమ్మ జాతర సందర్భంగా కౌశిక్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు కూడా ఆందోళన చేశారు. దీంతో వారందరినీ హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి నోటీసులు ఇచ్చారు సీఐడీ అధికారులు. దాదాపు 20 మందికి నోటీసులు అందజేశారు. సీఐడీ నోటీసులపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వేధిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే సీఐడీ నోటీసులు జారీ చేసిందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు..




# సిమెంట్- స్టీల్ ధరలు భారీగా పెంపు, ఇక నుంచి..!

**మన దునియా,హైదరాబాద్: మార్చి 31**



ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి చేదు వార్త. నిర్మాణ రంగ సామాగ్రి ధరలు భారీగా పెంచేందుకు రంగం సిద్ధమైంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ జ్వాలలు ఇప్పుడు నిర్మాణ రంగాన్ని తాకనున్నాయి.సిమెంట్.. స్టీల్ ధరలు భారీగా పెంచేందుకు కంపెనీలు సిద్ధం అయ్యాయి. కొత్త ఆర్థిక సంవత్సరం వేళ అధికారిక ప్రకటన చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ నిర్ణయం ఇప్పుడు సామాన్యులకు భారంగా మారనుంది.సిమెంట్.. స్టీల్ ధరలు భారీగా పెంచేందుకు రంగం సిద్ధం చేసారు. అధికారిక ప్రకటన మాత్రమే మిగిలి ఉంది. పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం నిర్మాణ రంగంపై తీవ్ర ప్రభావం చూపనుంది. దీనితో ఏపీ, తెలంగాణలో సిమెంట్ బస్తా ధర రూ.50 పెరగనున్నట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. ఈ ధరల పెరుగుదల వచ్చే వారం నుంచే అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో సిమెంట్ బస్తా ధర రూ.280-320 మధ్య ఉండగా, ఈ పెంపుదల తర్వాత రూ.320-370కి చేరనుంది. సిమెంట్ కంపెనీలు ఉపయోగించే పెట్రోలియం కోక్ ధర 130 డాలర్ల నుంచి 165 డాలర్లకు చేరడం, ఇండస్ట్రియల్ డీజిల్ రేటు రూ.23.75 పెరగడం వంటి కారణాల వల్ల ఈ ధరల పెరుగుదల చోటుచేసుకుంది.

**యుద్ధ ప్రభావంతో ధరల పెంపు**

అదే విధంగా స్టీల్ ధరలు భారీ పెరుగుతున్నాయి. స్టీల్ టన్ను రూ 2 వేల వరకు పెరిగే ఛాన్స్ ఉంది. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు మరియు ఇంధన ధరలు ఆకాశాన్నంటుతుండటంతో, దేశీయంగా సిమెంట్ ధరలు పెంచాల్సి వస్తుందని కంపెనీ లు చెబుతున్నాయి. గత 15 రోజుల్లోనే అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధర 39%, థర్మల్ కోల్ (బొగ్గు) 14%, మరియు పెట్ కోక్ ధరలు 18% మేర పెరగడం సిమెంట్ తయారీదారులపై తీవ్ర భారాన్ని మోపింది.సిమెంట్ ఉత్పత్తిలో ఇంధనం మరియు రవాణా ఖర్చులు కీలక పాత్ర పోషిస్తాయి కాబట్టి, ఈ పెరుగుదల నేరుగా వినియోగదారుని జేబుకు చిల్లు పెట్టనుంది. నష్టాలను అధిగమించేందుకు మరియు ఉత్పత్తి వ్యయాన్ని సమన్వయం చేసుకునేందుకు కంపెనీలు సిమెంట్ బస్తాపై కనీసం 60 వరకు ధర పెంచాల్సిన అవసరం ఉందని కంపెనీలు స్పష్టం చేస్తున్నాయి.

# కమలాపూర్‌లో 108, 102 అంబులెన్స్ సేవలు భేష్,







**ఆకస్మిక తనిఖీలో జిల్లా మేనేజర్ ప్రశంసలు**

**మన దునియా ప్రతినిధి బచ్చల శ్రీకాంత్ కమలాపూర్**

కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో పనిచేస్తున్న 108 మరియు 102 అంబులెన్స్ సేవలను హన్మకొండ జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లలో అందుబాటులో ఉన్న అత్యవసర వైద్య పరికరాలు, మందులు, ఆక్సిజన్ సిలిండర్లు, స్ట్రెచర్లు, ఫస్ట్ ఎయిడ్ సామాగ్రి వంటి పరికరాలను ఒక్కొక్కటిగా పరిశీలించి వాటి వినియోగం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే అంబులెన్స్ సేవలకు సంబంధించిన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు.మండల ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో 108 మరియు 102 అంబులెన్స్ సేవలు సమర్థవంతంగా అందుతున్నాయని తెలుసుకొని జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలందించడంలో అంబులెన్స్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, వారు సమయానికి స్పందించడం వల్ల ఎన్నో ప్రాణాలు కాపాడబడుతున్నాయని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఏప్రిల్ నెల నుంచి ఈ సంవత్సరం మార్చి నెల వరకు కమలాపూర్ మండల పరిధిలో 108 అంబులెన్స్ ద్వారా 1300 మందికి పైగా అత్యవసర సేవలు అందించినట్లు తెలిపారు. ప్రమాదాలు, అనారోగ్య సమస్యలు, హఠాత్తుగా వచ్చే వైద్య అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు.అలాగే గర్భిణీ స్త్రీలకు అందుబాటులో ఉన్న 102 అంబులెన్స్ సేవలు కూడా సమర్థవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గత ఏడాది కాలంలో 102 అంబులెన్స్ ద్వారా 3500 మందికి పైగా గర్భిణీ స్త్రీలను ఆసుపత్రులకు తరలించి సురక్షితంగా వైద్య సేవలు అందించినట్లు వెల్లడించారు. గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయం దగ్గరపడినప్పుడు తప్పనిసరిగా 102 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని, ఇది పూర్తిగా ఉచిత సేవ అని ఆయన తెలిపారు.ఇక వేసవికాలం ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు ఆరోగ్య పరంగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమయంలో వడదెబ్బ, డయేరియా, డీహైడ్రేషన్ వంటి ఆరోగ్య సమస్యలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల అంబులెన్స్‌లలో ఐస్ ప్యాక్‌లు, ఓఆర్ఎస్ ద్రావణాలు మరియు అవసరమైన మందులు ఎప్పటికప్పుడు నిల్వ ఉంచాలని సిబ్బందికి సూచించారు.అంబులెన్స్ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి కాల్ వచ్చిన వెంటనే స్పందించి మండల ప్రజలకు వేగంగా, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా మేనేజర్ ఆదేశించారు. ప్రజలు కూడా అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి సందేహం లేకుండా 108, 102 అంబులెన్స్ సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ తనిఖీ కార్యక్రమంలో 108 అంబులెన్స్ ఈఎంటీ వరికోలు శ్రీనివాస్, పైలట్ బండారి కుమారస్వామి, 102 అంబులెన్స్ కెప్టెన్ పవన్ తదితరులు పాల్గొన్నారు.కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో పనిచేస్తున్న 108 మరియు 102 అంబులెన్స్ సేవలను హన్మకొండ జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌లలో అందుబాటులో ఉన్న అత్యవసర వైద్య పరికరాలు, మందులు, ఆక్సిజన్ సిలిండర్లు, స్ట్రెచర్లు, ఫస్ట్ ఎయిడ్ సామాగ్రి వంటి పరికరాలను ఒక్కొక్కటిగా పరిశీలించి వాటి వినియోగం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే అంబులెన్స్ సేవలకు సంబంధించిన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు.మండల ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో 108 మరియు 102 అంబులెన్స్ సేవలు సమర్థవంతంగా అందుతున్నాయని తెలుసుకొని జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలందించడంలో అంబులెన్స్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, వారు సమయానికి స్పందించడం వల్ల ఎన్నో ప్రాణాలు కాపాడబడుతున్నాయని ఆయన అభినందించారు.

## మదనపల్లె మణప్పురం రితి జువలర్స్ లో భారీ మోసం

**మన దునియా అన్నమయ్య జిల్లా మదనపల్లె:మార్చి 31**

అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని మణప్పురం రితి జువెలరీస్ దుకాణంలో భారీ మోసం వెలుగు చూసింది. తరుగు, కూలి లేకుండా తక్కువ ధరకే బంగారం ఇస్తామని నమ్మ బలికి అమాయక ప్రజలు, వినియోగారులు, ఖాతాదారుల చెంత రూ. కోట్లల్లో డబ్బులు వసూలు చేసిన మేనేజర్ సూరజ్ పరారవడం సోమవారం రాత్రి స్థానికంగా తీవ్ర కలకం రేపింది. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న మణప్పురం రితి జువెలరీస్ లో కేరళకు చెందిన సూరజ్ మేనేజర్ గా పని చేసేవాడు. ఈ క్రమంలో మణప్పురం జువెలరీ సమస్థ వినియోగదారులకు ఆకర్షణీయమైన పథకాలను ప్రవేశపెట్టింది. తరుగు, కూలీ లేకుండానే బంగారం ఇస్తాం అంటూ ఊదరగొట్టి. చీటీల రూపంలో నెల నెల సాధారణ ప్రజలు, ఖాతాదారులు, వినియోగదారుల నుండి డబ్బులు వసూలు పథకంలో పట్టణంతో పాటు జిల్లాలోని అనేక మందిని చేర్పించినట్లు తెలిసింది. వీరి దగ్గర డబ్బు ప్రోగుచేసిన మేనేజర్ సూరజ్ పైకం మెత్తాన్ని ఐడీల ద్వారా దొంగ రసీదులు తయారుచేసి తన సొంత అకౌంటుకు వేయించుకున్నట్లు సమాచారం. ఇలా సుమారు రూ.2.5 కోట్లకుపైగా వినియోగదారుల డబ్బులు దారి మల్లించి ఇటీవల సూరజ్ సమస్థకు కూడా బురిడికొట్టించి పరారయ్యాడు చీటీల కంతులు తీరిన బాధితులు, చీటీలు కట్టిన వారు క్యా కడుతున్నావారికి యాజామాన్యం నుంచి ఎలాంటి భరోసా దక్కలేదు. దీంతో బాధితులు ప్రస్తుతం పనిచేస్తున్న మేనేజర్ మోహన్ ను నిలదీశారు. తాము సూరజ్ చేతిలో మేసపోయామని మాకు సమస్తే డబ్బు చెల్లించాలని డిమాండ్ చేశారు. తాము సమస్థను చూసి పెట్టుబడి పెట్టామని తమకు సమస్టనే పూచిపడి ఎప్పట్లోగా ఇస్తారో తెల్చాల్చి ఉందని నిలదీచారు. సమస్త మేనేజర్ నుంచి సమాధానం రాకపోవడంతో బాధితులు సమస్త ఎదుట నిరసనకు దిగి ఆందోళన చేశారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

ఏప్రిల్ । బుధవారం । 1 । 2026



# మహబూబాబాద్ పోలీస్ శాఖలో 'శబరీష్' మార్క్ ప్రక్షాళన: అవినీతి తిమింగలాలకు ఇక చమటలే!

**సి.ఐ.ల బదిలీలు కేవలం ఆరంభమే.. తదుపరి టార్గెట్ ఎవరు**

**న్యాయం తప్పితే వేటు తప్పదు: కిందిస్థాయి సిబ్బందికి ఎస్పీ స్ట్రాంగ్ సిగ్నల్స్.**

**మన దునియా,మహబూబాబాద్ జిల్లా:మార్చి 31**

మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న పరిణామాలు ఖాకీ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తనదైన శైలిలో దూసుకుపోతున్న ఎస్పీ శబరీష్ గారు, తాజాగా శాఖలో పేరుకుపోయిన అవినీతి జడలను కత్తిరించే పనిలో పడ్డారు.

సి.ఐ.ల తర్వాత 'వేటు' ఎవరిపై

ఇటీవలే జిల్లాలో పలువురు సి.ఐ.లను బదిలీ చేస్తూ తీసుకున్న నిర్ణయం కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందని పోలీస్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. సి.ఐ.ల బదిలీల తర్వాత ఇప్పుడు అందరి కళ్లు ఎస్.ఐ.లు మరియు కిందిస్థాయి రైటర్లు, హెడ్ కానిస్టేబుళ్లపై పడ్డాయి. ఎవరైతే స్టేషన్లలో తిష్టవేసి, పైరవీకారులతో చేతులు కలిపి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారో, వారి చిట్టా ఇప్పటికే ఎస్పీ కార్యాలయానికి చేరినట్లు సమాచారం.

**వణుకుతున్న 'అవినీతి తిమింగలాలు'.!**

చట్టాన్ని చుట్ట చుట్టేసి, అక్రమ సంపాదనకు అలవాటు పడ్డ కొందరు కిందిస్థాయి అధికారుల గుండెల్లో ఇప్పుడు ఎస్పీ పేరు వింటేనే వణుకు మొదలైంది. "పని చేసే వాడికి నా అండ ఉంటుంది.. తప్పు చేసే వాడికి శిక్ష తప్పదు" అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఎస్పీ శబరీష్, క్షేత్రస్థాయిలో నిఘా పెంచారు."బాధితుడి కన్నీరు తుడవని ఖాకీ డ్రెస్ ఎందుకు? న్యాయం వైపు అడుగులు వేయండి.. ప్రజల నమ్మకాన్ని కాపాడండి." --- జిల్లా ఎస్పీ శబరీష్ గారి హెచ్చరిక.

**శాఖలో ప్రక్షాళన.. సామాన్యుడికి భరోసా..**




స్టేషన్ కు వచ్చే సామాన్యుడికి న్యాయం జరగాలని, పైరవీలకు తావుండకూడదని ఎస్పీ గారు తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి. అవినీతికి పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేయడంతో, అక్రమార్కులు ఇప్పుడు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు.మొత్తానికి, ఎస్పీ శబరీష్ గారి మార్క్ ప్రక్షాళనతో మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖలో కొత్త ఉత్తేజం రావడమే కాకుండా, తప్పు చేసే వారికి మాత్రం సింహస్వప్నంలా మారుతోంది. తదుపరి బదిలీల జాబితాలో ఎవరి పేర్లు ఉన్నాయో అన్న భయం ఇప్పుడు కిందిస్థాయి సిబ్బందిని వెంటాడుతోంది.

# ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహణ..డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు.

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలి.**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, గ్రామసభ నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్షించిన డిప్యూటీ సిఎం.**

**మన దునియా,ములుగు జిల్లా: మార్చి 31**

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రతిబింబించేలా గ్రామసభ నిర్వహించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మంగళవారం హైదరాబాద్ నుంచి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం అమలు, ఏప్రిల్ 2న నిర్వహించే గ్రామ, వార్డుసభల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలలో ప్రజలకు అందించే సమాచారం ఒకే రీతిన ఉండాలని, గ్రామ సభలకు వార్డు మెంబర్ నుంచి ఎంపీ, మంత్రుల వరకు ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు.గ్రామసభలో ముఖ్యమంత్రి సందేశం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న లబ్ధిదారుల చేత గ్రామ సభలలో మాట్లాడించాలని అన్నారు.జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత బీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతో పాటు, పాలు, రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వివరించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ విస్తృతంగా ప్రచారం జరిగేలా చూడాలని అన్నారు. సాంస్కృతిక శాఖ కళాకారులను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని అన్నారు.గ్రామాలకు ప్రభుత్వం భారీ ఎత్తున విడుదల చేసిన నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు కలెక్టర్లు సమీక్షిస్తూ విజయవంతంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు.సీఎస్ కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చ్ 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైల్స్ సత్వర పరిష్కారం, పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న గ్రామ, వార్డు సభలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ప్రతి జిల్లాలో గ్రామ సభలు ఎలా జరుగుతున్నాయి అనే అంశంపై రిపోర్టు అందించాలని కలెక్టర్ లను ఆదేశించారు. గ్రామ సభలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనేలా చూడాలని, స్థానిక ప్రజా ప్రతినిధులు తప్పనిసరిగా గ్రామసభలో ఉండాలని అన్నారు.గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, వివిధ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియ జేయాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. గ్రామసభ తరహాలో మున్సిపాలిటీ వార్డులో సైతం సభలు నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ లో ప్రతిపాదించిన వివిధ పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా గ్రామ, వార్డు సభలలో ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలందరికీ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం తెలిసే విధంగా వార్డు సభలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 2 తేదీన గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని తెలిపారు. గ్రామ, వార్డు సభలు నిర్బహణపై ప్రభుత్వం జారీ చేసిన షెడ్యూల్ మరియు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం, జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామ సభలు సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం కోసం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నియమితులైన ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను తప్పనిసరిగా నిర్వహించి, నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప్రజలందరూ గ్రామ సభలకు హాజరై తమ అభిప్రాయాలు, సమస్యలను వెల్లడించి, గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి పి ఓ వెంకయ్య, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, డి ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, డి ఏ ఓ సురేష్ కుమార్, సిపిఓ ప్రకాశ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కల్తీసారా తాగకండంటే బద్నాం చేస్తారా?: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫైర్

**మన దునియా,హైదరాబాద్,మార్చి 31**



తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. కల్తీసారా తాగకండి అంటే తనని బద్నాం చేస్తారా? అంటూ తనపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు ప్రైవసీ అనేది లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆదివాసీలు లిక్కర్ చేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే కరెక్టా? అంటూ ఆయన ప్రశ్నించారు. ఇప్పసారాకు 3 వేల ఏళ్ల చరిత్ర ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇప్పసారా ఇండియన్ లిక్కర్ అని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా సినీ తారలపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను డ్రగ్ టెస్ట్ చేసుకున్నానని చెప్పారు. సినీ తారలు కూడా డ్రగ్ టెస్ట్ చేసుకోవాలని ఆయన సూచించారు. సినీ తారలపైనే అధికంగా డ్రగ్ రూమర్స్ ఉన్నాయని గుర్తు చేశారు. కానీ రాజకీయ నాయకులపై డ్రగ్ రూమర్స్ తక్కువేనన్నారు. ప్రతి 90 రోజులకు ఒక సారి డ్రగ్ టెస్ట్ చేసుకోవాలంటూ సినీ తారలకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సూచించారు. డ్రగ్ టెస్ట్‌లో నెగెటివ్ వస్తేనే షూటింగ్స్‌లలో పాల్గొనేందుకు వారికి అనుమతి ఇవ్వాలని స్పష్టం చేశారు.చిత్ర పరిశ్రమలలోనే డ్రగ్స్ బారిన పడిన వారు అధికంగా ఉన్నారని ప్రజలు భావిస్తున్నారన్నారు. సీఎం రేవంత్ మందు తాగడు.. సిగరెట్ ముట్టుకోడని తెల్షిపారు. తమ యాక్టర్ డ్రగ్ అడిక్ట్ కాదన్నారు. తాము కూడా డ్రగ్స్‌కి దూరంగా ఉండాలనుకుంటున్నారని జడ్చెర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు.ఇప్పసారాకు శతాబ్దాల చరిత్ర ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఇటీవల వెల్లడించారు. ఈ ఇప్పసారా తాగడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందన్నారు. గతంలో ఈ ఇప్పసారి తాగి 110 ఏళ్లు బతికారని అనిరుధ్ రెడ్డి వివరించారు. అనిరుధ్ వ్యాఖ్యలపై ప్రజలు తమదైన శైలిలో సోషల్ మీడియా వేదికగా స్పందిస్తున్నారు..

## దేశ వికాసంలో రాజస్థాన్ ప్రజల పాత్ర ఎనలేనిది: రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా





**మన దునియా,హైదరాబాద్,మార్చి 31**

దేశ వికాసంలో రాజస్థాన్ ప్రజల పాత్ర ఎనలేనిదని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. సోమవారం లోక్ భవన్ లో ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్ లో భాగంగా రాజస్థాన్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో హైదరాబాద్ లో ఉంటున్న రాజస్థాన్ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకలకు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణితో పాటుగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ... దేశంలో సంస్కృతి, సాంప్రదాయాల పరంగా రాజస్థాన్ కు ఎంతో ప్రత్యేకత ఉందన్నారు.భగవాన్ శ్రీ రాముడు, జన్మభూమి స్వర్గం కంటే మిన్న అని చెప్పారని.. వారి స్ఫూర్తితోనే రాజస్థాన్ ప్రజలు దేశ అభివృద్ధి, సాంస్కృతిక వికాసంకు గొప్ప సేవ చేస్తున్నారని గవర్నర్ కొనియాడారు.గవర్నర్ సందేశం అనంతరం ఏర్పాటు చేసిన రాజస్థాన్ సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను కట్టిపడేశాయి. కార్యక్రమంలో గవర్నర్ గారి సంయుక్త కార్యదర్శి శశికిరణాచారి, ఇతర లోక్ భవన్ ఉన్నతాధికారులు, రాజస్థాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సముద్ర ప్రయాణం: కాకినాడ టు వైజాగ్ భీమిలి 45నిమిషాల్లోనే.. రూ.200 టికెట్!

**మన దునియా,ఆంధ్రప్రదేశ్:మార్చి 31**



ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తేవడానికి ఇది ఆలంబనగా నిలవబోతోందా? అంటే అవుననే అంచనా వేస్తున్నారు. ఐఐటి మద్రాస్ స్టార్టప్ రూపొందించిన సీగ్లైడర్ సాంకేతికత అందుబాటులోకి వస్తే..కాకినాడ నుండి వైజాగ్ లేదా భీమిలికి ప్రయాణం అత్యంత వేగంగా.. అతి తక్కువ ఖర్చుతో పూర్తవుతుంది. కోల్‌కతా నుండి చెన్నై వరకు సుమారు 1668 కిలోమీటర్ల దూరాన్ని కేవలం రూ.600లతో.. 3 గంటల్లో చేరుకోగలిగే ఈ టెక్నాలజీ ఏపీ తీరప్రాంతానికి సరికొత్త రూపును ఎందుకు ఇవ్వదు అనేదే అందరి ఆలోచన.ఈ సీగ్లైడర్లు విమానాల మాదిరిగా కాకుండా.. సముద్ర ఉపరితలానికి కేవలం 4 మీటర్ల ఎత్తులో వింగ్-ఇన్-గ్రౌండ్ (డబ్ల్యూఐజీ) ఎఫెక్ట్‌తో ప్రయాణిస్తాయి. దీనివల్ల గాలి రాపిడి తగ్గి ఇంధన వినియోగం భారీగా తగ్గుతుంది. కాకినాడ నుండి భీమిలి వరకు ఉన్న సుమారు 200 కిలోమీటర్ల లోపు దూరాన్ని ఈ వాహనంలో ప్రయాణిస్తే.. టికెట్ ధర రూ.200 కంటే తక్కువగానే ఇవ్వొచ్చని కూడా చర్చ సాగుతోంది. ఇది సామాన్య ప్రయాణికులకు ఒక వరం లా మారే వీలుంది.ఈ ప్రాజెక్ట్ కేవలం రవాణాకే కాకుండా పర్యాటక రంగానికి కూడా ఊతమిస్తు

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# షుగర్ ఫ్రీ స్నాక్స్ ఆరోగ్యానికి మంచిదా?

కాలం మారుతున్న కొద్దీ మనం తినే ఆహారంలో కూడా విషపూరిత అంశాలు చేరిపోతున్నాయి. మనం రోజూ తినే ఆహారమే నేడు మనిషి ఎదుర్కొంటున్న అనేక వ్యాధులకు కారణం. మొదట్లో, చెడుకు బానిసలుగా ఉన్నవారు మాత్రమే అనారోగ్యానికి గురవుతారు. అయితే ఇప్పుడు మనం తినే ఆహారంలో కాస్త మార్పు వచ్చినా గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో షుగర్, స్థూలకాయం, క్యాన్సర్ వంటి సమస్యలు పంచదారతో కూడిన ఆహారం తీసుకోవడం వల్ల వస్తాయని చెప్పారు. అందువల్ల, చాలా మంది ప్రజలు చక్కెర ఆహారాలకు దూరంగా ఉండటం , చక్కెర లేని ఉత్పత్తులను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని గడుపుతున్నారని అనుకుంటారు. అయితే మనం అనుకున్నట్లుగా చక్కెర రహిత ఉత్పత్తులు నిజంగా ఆరోగ్యానికి మంచివేనా? దీని గురించి నిపుణులు ఏమంటారు? పేరు సూచించినట్లుగా, చక్కెరను ఉపయోగించకుండా చక్కెర రహిత ఉత్పత్తులు తయారు చేయబడతాయి . కానీ తీపి రుచిని అందించడానికి తక్కువ కేలరీలతో ప్రత్యామ్నాయ స్వీటెనర్లను ఉపయోగిస్తారు. అస్పర్టమే సాధారణంగా అటువంటి చక్కెర రహిత ఉత్పత్తులలో ఉపయోగిస్తారు. వీటిని సాధారణంగా చూయింగ్ గమ్ , బేకింగ్ సోడాలో ఉపయోగిస్తారు. అస్పర్టమే కాకుండా, సాచరిన్ , సుక్రలోజ్ కూడా సాధారణంగా చక్కెర రహిత ఉత్పత్తులలో కనిపిస్తాయి. ఇప్పుడు మన ముందున్న ప్రశ్న ఏమిటంటే, చక్కెరను ఉపయోగించకుండా తయారు చేసే ఈ షుగర్ ఫ్రీ ఉత్పత్తుల వినియోగం నిజంగా ఆరోగ్యానికి మంచిదేనా, పోషకాహార నిపుణుడు అమిత గాద్రే ప్రకారం, చక్కెర కంటెంట్ వినియోగంతో పోలిస్తే చక్కెర లేని స్వీట్లు తీసుకోవడం ఆరోగ్యానికి




మంచిదే. ఉత్పత్తులు. కానీ షుగర్ లేదనే కారణంతో ఎక్కువగా తినడం ప్రారంభిస్తే సమస్యలు వస్తాయి. పండుగల సమయంలో తరచుగా భోజనం చేయడంలో తప్పులేదు. ప్రతిరోజూ షుగర్ ఫ్రీ ఉత్పత్తులను తీసుకోవడం ఖచ్చితంగా మంచిది కాదు. షుగర్ ఫ్రీ క్యాండీలలో కూడా మీరు జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే వాటిలో మీ క్యాలరీలను పెంచే ఇతర పదార్థాలు ఉంటాయి. అమిత ప్రకారం, మీరు వారానికి ఒకసారి చక్కెర లేని ఉత్పత్తిని తీసుకోవచ్చు. మిఠాయిల కోసం మార్కెట్లకు వెళ్లినప్పుడు రెండు రకాల స్వీట్లు దొరుకుతాయి. ఒకదానిలో షుగర్ వాడలేదని రాసి ఉండగా, మరో దానిలో షుగర్ ఫ్రీ అని రాసి ఉంది. మంచి ఆరోగ్యం విషయంలో దేన్ని ఎంచుకోవాలి అనే విషయంలో వినియోగదారులుగా మనం అయోమయం చెందడం సర్వసాధారణం. అయితే రెంటికి ఏమైనా తేడా ఉందా? లేక వీరిద్దరూ మిఠాయిల కోవకు చెందినవారే అనే సందేహం రావడం సహజం. వారు చక్కెరను ఉపయోగించరు లేదా చక్కెర రహితంగా లేబుల్ చేయబడిన ఉత్పత్తులలో చక్కెరకు ప్రత్యామ్నాయంగా ఏ ఇతర ఉత్పత్తిని ఉపయోగించరు. కానీ ఆ మిఠాయిని తయారు చేయడానికి ఉపయోగించే ఇతర పదార్థాలు తీపి భాగం కలిగి ఉండవచ్చు. కానీ షుగర్ ఫ్రీ ఉత్పత్తులలో చక్కెర ఉండదు. బదులుగా, అస్పర్టమే, సాచరిన్ , సుక్రలోజ్ వంటి పైన పేర్కొన్న పదార్థాలు ఉపయోగించబడతాయి. వీటిలో ఏది తినాలనేది మన ఇష్టం.


## ఈ టీలు తాగితే చాలు.. బెల్లీ ఫ్యాట్ కరిగిపోవడం ఖాయం!



ప్రస్తుత రోజుల్లో స్త్రీ పురుషులు చాలామంది అధిక బరువు బెల్లీ ఫ్యాట్ సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. వీటి కారణంగా చాలామంది వారి సొంత పనులు చేసుకోవడానికి కూడా ఇబ్బంది పడుతూ ఉంటారు.కొన్ని కొన్ని సార్లు ఈ బెల్లీ ఫ్యాట్ కారణంగా బాడీ షేమింగ్ కామెంట్స్ ని కూడా ఎదుర్కోవాల్సి వస్తూ ఉంటుంది. అయితే ఈ బెల్లీ ఫ్యాట్ ని కరిగించుకోవడం కోసం కొన్ని రకాల టీలు బాగా ఉపయోగపడతాయి అని చెబుతున్నారు. ఇంతకీ ఆ టీ లు ఏవి అన్న విషయానికి వస్తే.. బరువు తగ్గడానికి ఉపయోగించే టీలను స్లిమ్మింగ్ టీలు అని పిలుస్తారు. ఈ స్లిమ్మింగ్ టీకి దాని ప్రభావాన్ని అందించే రెండు ప్రాథమిక పదార్థాలు కెఫిన్ , పాలీఫెనాల్స్. అదనపు ట్రైగ్లిజరైడ్‌లను కరిగించే నిర్దిష్ట ఎంజైమ్‌ను ప్రేరేపించడం ద్వారా, పాలీఫెనాల్స్ భాగం శరీరంలో అధిక ట్రైగ్లిజరైడ్ ఏర్పడే ప్రమాదాన్ని తొలగిస్తుందట. అలాగే శరీరంలో కొవ్వును సైతం కరిగిస్తుందని చెబుతున్నారు. కాగా స్లిమ్మింగ్ టీ తాగడం వల్ల జీవక్రియ రేటును పెంచడంలో సహాయపడుతుందట. ఇది శరీరంలో కొవ్వును చాలా తొందరగా కరిగిస్తుందని, ఇది వినియోగించే కేలరీల పరిమాణాన్ని కూడా తగ్గిస్తుందని చెబుతున్నారు. కార్బోహైడ్రేట్లు, చక్కెరలను కొవ్వుగా మార్చకుండా శరీరాన్ని నిరోధిస్తుందట. ఇది శరీరంలో ని కొవ్వు పరిమాణాన్ని తగ్గిస్తుందని, మీరు బరువు తగ్గడానికి కొన్ని సులభమైన కార్యకలాపాలతో స్లిమ్మింగ్ టీని కూడా తాగేస్తే, సులభంగా బరువు తగ్గవచ్చని చెబుతున్నారు వైద్యులు. బయట మార్కెట్లో మనకు అనేక రకాల స్లిమ్మింగ్ టీలు అందుబాటులో ఉన్నాయి. వాటిని తాగడం వల్ల ఈజీగా మీరు అధిక బరువుతో పాటు బెల్లీ ఫ్యాట్ ని కూడా కరిగించుకోవచ్చు.

## ఈ ఫేస్ ప్యాక్ ట్రై చేస్తే చాలు.. నిముషాల్లో స్కిన్ మెరిసిపోవాల్సిందే!

చాలామంది స్త్రీ పురుషులు అందంగా కనిపించడం కోసం వేలకు వేలు డబ్బులు ఖర్చు చేస్తూ ఉంటారు. బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరుగుతూ, రకరకాల బ్యూటీ ప్రోడక్టులు ఉపయోగిస్తూ ఉంటారు. ఇంకొందరు సహజంగా కనిపించే అందం కోసం ప్రయత్నిస్తూ ఉంటారు. కొందరు ఫంక్షన్ల కోసం నిమిషాల్లోనే మెరిసిపోయే స్కిన్ కావాలని కోరుకుంటూ ఉంటారు. మరి అలాంటి వాళ్ళు ఎటువంటి ఫేస్ ప్యాక్ ట్రై చేయాలో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అందులో మొదటిది శనగపిండి, పసుపు ఫేస్ ప్యాక్ కూడా ఒకటి. ఈ ప్యాక్ చేయడానికి మీరు రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండి, ఒక టీస్పూన్ పసుపు పొడిని కలపాలి. పేస్ట్ చేయడానికి పాలు లేదా రోజ్ వాటర్ ఉపయోగించవచ్చు. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత శుభ్రం చేస్తే సరిపోతుందట. మరొక రెమిడీ విషయానికి వస్తే.. బంగాళదుంప అలోవెరా, శెనగపిండి ఫేస్ ప్యాక్.. అయితే ఈ ప్యాక్ చేయడానికి బంగాళదుంప గుజ్జు, అలోవెరా జెల్ , రెండు టేబుల్ స్పూన్ల శెనగపిండిని కలపాలి. మీరు పేస్ట్ చేయడానికి నీటిని ఉపయోగించవచ్చు. ఈ ఇఆ ఫేస్ ప్యాక్‌ని అప్లై చేసి, మీ చర్మంపై 10 నిమిషాల పాటు ఉంచి, తర్వాత శుభ్రం చేయవచ్చని చెబుతున్నారు. మరో ఫేస్ ప్యాక్ విషయానికి వస్తే.. నిమ్మకాయ టమాటో ఫేస్ ప్యాక్ తో ఇన్స్టంట్ అందాన్ని పొందవచ్చు అని చెబుతున్నారు. మరి ఈ మిశ్రమాన్ని ఎలా తయారు చేసుకోవాలి అన్న విషయానికి వస్తే.. ఈ ప్యాక్ కోసం, టొమాటో గుజ్జును తీసుకొని, ఒక టీస్పూన్ నిమ్మరసం జోడించాలి. అలా అప్లై చేసి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత ముఖం శుభ్రం చేసుకోవాలి. మెరిసే చర్మం సొంతం కావాలి అనుకున్న వారు కాఫీ పాలు ప్యాక్ ట్రై చేస్తే చాలు. అందుకోసం ఈ రెండు పదార్థాలను 2:1 నిష్పత్తిలో కలిపి, మీ ముఖం మీద అప్లై చేయాలి. పాలలోని లక్షణాలు మీ చర్మానికి స్థితిస్థాపకతను నిర్ధారిస్తాయి. ఇది ముఖంపై ముడతలను తగ్గించడంతో పాటు, ముఖం మెరిసిపోయేలా చేయడంలో సహాయపడుతుందని చెబుతున్నారు.



## ఉద్యోగులు చేయి, మణికట్టు నొప్పితో ఎందుకు బాధపడుతున్నారు..?



నిరంతరం కంప్యూటర్ ముందు కూర్చునే వృత్తి నిపుణులు పని చేయడం సహజం. రోజులో ఎక్కువ భాగం పనికి కేటాయించడం అనేది కొంత మందిలో ఏదో ఒక అవసరం , ఆధునిక జీవనశైలి వలె దీనిని నివారించలేము అనేది కూడా వాస్తవం. చాలా మంది పని నిపుణులు పనిలో ఎక్కువ గంటలు గడపడం వంటి అనేక కారణాల వల్ల వేళ్లు, మణికట్టు, మోచేతులు , చేతుల్లో తీవ్రమైన నొప్పిని అనుభవిస్తారు. ఈ నొప్పిని తనిఖీ చేయకపోతే, ఇది దీర్ఘకాలిక చలనశీలత సమస్యలకు దారి తీస్తుంది. మీరు చేయగలిగే అనేక చేతి వ్యాయామాలు ఉన్నాయి, దీని కోసం డాక్టర్ లేదా ఫిజియోథెరపిస్ట్ మీకు మార్గనిర్దేశం చేయవచ్చు. ఆఫీసుకు వెళ్లేవారిలో చేయి నొప్పికి ఆరు సాధారణ కారణాల గురించి తెలుసుకుందాం. కంప్యూటర్‌ను ఉపయోగిస్తున్నప్పుడు టైపింగ్, మౌస్ ఉపయోగించడం, చేతిని నిరంతరం ఎత్తడం వంటి పునరావృత కదలికలు తరచుగా జరుగుతాయి, ఇది కండరాలు, స్నాయువులు , నరాలలో మంట , మైక్రోట్రామాకు దారితీస్తుంది. ఇది సాధారణంగా మణికట్టు, మోచేతులు , భుజాలను ప్రభావితం చేస్తుంది. కీబోర్డ్ , మౌస్ ఎక్కువసేపు ఉపయోగించడం వల్ల తరచుగా చేతులు , మణికట్టులో నొప్పి వస్తుంది. కొన్నిసార్లు తప్పు టైపింగ్ టెక్నిక్ లేదా గ్రిప్ ఉపయోగించే అవకాశాలు ఉన్నాయి. ఇందుకోసం మధ్యమధ్యలో చిన్నపాటి విరామాలు తీసుకోవడం, చేతులు, చేతులు, భుజాలను సాగదీయడం వంటి సాధారణ వ్యాయామాలు చేయవచ్చు. మీ కుర్చీ చాలా ఎత్తుగా లేదా చాలా తక్కువగా ఉంటే లేదా మీ డెస్క్ , మానిటర్ సరిగ్గా సర్దుబాటు చేయకపోతే, అది మీ మెడ, భుజాలు , చేతుల్లో ఒత్తిడిని కలిగిస్తుంది . ఈ నొప్పి మీ మణికట్టును ప్రభావితం చేసే కార్పల్ టన్నెల్ సిండ్రోమ్ , స్నాయువుల వాపు వంటి టెండినిటిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. మీకు సరిపోయేలా కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం ఈ సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. మీరు విరామం లేకుండా చాలా గంటలు పని చేస్తున్నారని గమనించండి. వ్యాయామం లేకపోవడం లేదా శారీరక శ్రమ లేకపోవడంతో పాటు పెరిగిన పని , ఒత్తిడి తీవ్రమైన నొప్పికి దారి తీస్తుంది. టెన్నిస్ ఎల్బో లేదా గోల్ఫర్స్ ఎల్బో వంటి టెండినిటిస్ (కండరాల వాపు) వంటి పరిస్థితులను నిర్ధారించడానికి మీ వైద్యుడికి వైద్య పరీక్ష సహాయపడుతుంది , ఇవి మోచేయిని ప్రభావితం చేసే సాధారణ సమస్యలు. ముఖ్యంగా పునరావృత కార్యకలాపాలు చేసే వ్యక్తులలో ఈ నొప్పులు సర్వసాధారణం. అలాంటి నొప్పి లేదా అసౌకర్యం ఉంటే, వైద్యుడిని చూడటం మంచిది. ఒక వ్యక్తి పేలవమైన , నిష్క్రియాత్మక జీవనశైలిని నడిపించినప్పుడు , శారీరక శ్రమలకు తక్కువ సమయం ఇచ్చినప్పుడు, వారు కండరాల నొప్పి సమస్యను అభివృద్ధి చేయవచ్చు. అదనంగా, ధూమపానం లేదా ఊబకాయం , మునుపటి గాయాలు లేదా మధుమేహం , ఆర్థరైటిస్ వంటి సమస్యలను కలిగి ఉన్న వ్యక్తులు చేతులు , చేతుల్లో నొప్పిని కలిగి ఉంటారు. దీని కోసం, క్రమం తప్పకుండా స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి , మీ పని స్థలాన్ని మీకు సౌకర్యవంతంగా ఉంచండి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు కూడా చేయించుకోండి.

## తిప్పతీగ ఆకు తింటే తిప్పలన్నీ మాయం..



తిప్పతీగ ఆయుర్వేదంలో చాలా పురాతనమైన ఔషధ మొక్క. దీని ఆకులు, కాండం రెండూ అనేక ఆరోగ్య సమస్యలకు మంచి ఔషధంగా పనిచేస్తాయి. ఈ మొక్కలో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక వ్యాధులను తగ్గించడంలో సహాయపడుతుంది.1. ఎముకలు: తిప్ప తీగను ప్రధానంగా ఎముకల బలహీనత, విరుగుడు గాయాలు (ఫ్రాక్చర్) సందర్భాలలో ఉపయోగిస్తారు. ఇది ఎముక కణాలను పునరుత్పత్తి చేస్తుంది. విరిగిన ఎముకలు మళ్లీ త్వరగా కుదించడానికి సహాయపడుతుంది. ఇందులో కాల్షియం, ఫాస్పరస్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకల కండరాలను బలపరుస్తుంది.2. జీర్ణక్రియ: తిప్ప తీగ ఆకులను జీర్ణ సమస్యలకు ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తారు. ఇది అజీర్ణం, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. తిప్ప తీగ ఆకుల ముద్దను తింటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది.3. బరువు తగ్గడం: బచ్చలి కూరను బరువు తగ్గించే ప్రక్రియలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్కలో ఉండే కాంపౌండ్స్ కొవ్వును కరిగించి శరీరంలో కొవ్వు నిల్వలను తగ్గిస్తాయి. ఇది శరీరంలో జీవక్రియను పెంచుతుంది. తద్వారా క్యాలరీలు తక్కువగా ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయపడుతుంది. 4. చక్కెర నియంత్రణ: తిప్పతీగ ఆకులు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. మధుమేహం ఉన్నవారికి ఇది ప్రధానంగా ఉపయోగపడుతుంది. ఈ మొక్కలోని రసాయనాలు ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. అందువలన, ఇది మధుమేహం ప్రభావాన్ని తగ్గిస్తుంది. 5. కీళ్లనొప్పులు: తిప్ప తీగలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. కీళ్లనొప్పులు వంటి వ్యాధుల నివారణలో ఈ మొక్కను ఉపయోగించడం వల్ల శరీరంలోని కీళ్లలో మంట మరియు నొప్పులు తగ్గుతాయి. జాయింట్ సెన్సిటివిటీని తగ్గించడం ద్వారా జాయింట్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరుస్తుంది. 6. చర్మ సమస్యలు: తిప్ప తీగ ఆకులు చర్మ సమస్యలకు ఉపయోగపడతాయి. ఇందులోని క్రిమినా శక లక్షణాలు కోతలు, కాలిన గాయాలు, చర్మ ఇన్ఫెక్షన్ల వంటి చర్మ సమస్యలను నివారిస్తాయి. ఆకును రసాన్ని తీసుకుని చర్మానికి రాసుకుంటే చర్మంపై జిడ్డు, మొటిమలు తగ్గుతాయి.

## అందం కోసం విలువైన రహస్యం పటిక

పటిక అనేది బహుముఖ సహజ నివారణ. పటికను మీరు సాధారణంగా కొన్ని షాపుల్లో చూసే ఉంటారు. ఈ పటికలో క్రిమి సంహారక గుణాలు కలిగి ఉండడంతో, గాయాలైనప్పుడు రక్తం కారిపోకుండా పటిక కాపాడగలదు. ఇందులోని పొటాషియం, అల్యూమినియం, సల్ఫేట్ అనే రసాయన పదార్థాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరిస్తాయి. ఇది జుట్టును శుభ్రపరచడంలో, శరీరంపై ముడుతలకు చికిత్స చేయడంలో, చెమటను నియంత్రించడంలో, చిగుళ్ల రక్తస్రావం నుండి ఉపశమనం పొందడంలో ఇంకా మూత్ర ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి మరియు చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికను దంతాలను శుభ్రపరచడానికి, చిగుళ్ళను బలోపేతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది పంటి నొప్పిని కూడా తగ్గిస్తుంది. పటికలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది చర్మంపై ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. పటిక నీటితో జుట్టు కడగడం వల్ల తలపై ఉన్న జుట్టులో ఉండే మురికి, పేలు వంటి తొలగిపోతాయి. పటికను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మీ జుట్టును కడగాలి. యూరిన్ ఇన్ఫెక్షన్ నుండి ఉపశమనం కలిగించేందుకు ప్రైవేట్ పార్ట్ లను శుభ్రం చేయడానికి పటిక నీరు ఉపయోగపడుతుంది.



పటిక పొడి శరీరంలో వాపు, నొప్పిని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ప్రభావిత ప్రాంతంపై దీన్ని పూయడం మంచిది. పటిక నీటిని ముఖానికి పట్టించడం వల్ల ముడతలు తగ్గుతాయి. రెగ్యులర్ గా ఉపయోగించడం వల్ల చర్మం బిగుతుగా, కాంతివంతంగా మారుతుంది. పటిక చెమట వాసనను తగ్గించడంలో సహాయపడుతుంది. పటిక నీటితో స్నానం చేయడం వల్ల చెమట సమస్య తగ్గుతుంది. పటిక నీటితో పుక్కిలించడం చిగుళ్ల నుండి రక్తస్రావం నుండి ఉపశమనం కలిగిస్తుంది. నోటి దుర్వాసనను కూడా తగ్గిస్తుంది.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఏప్రిల్ | బుధవారం | 1 | 2026



# ఐపీఎల్ 2026: టాస్ గెలిచిన పంజాబ్... గుజరాత్‌తో తొలి పోరు




మొహాలీలోని పీసీఏ న్యూ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్ నాలుగో మ్యాచ్ ప్రారంభమైంది. గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ టాస్ గెలిచి, ముందుగా బౌలింగ్ ఎంచుకుంది. ఇరు జట్లకు ఈ సీజన్‌లో ఇదే తొలి మ్యాచ్ కావడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. గతేడాది (2025) ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ అద్భుత ప్రదర్శనతో ఫైనల్స్‌కు చేరి రన్నరప్‌గా నిలిచిన విషయం తెలిసిందే. మరోవైపు, శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని గుజరాత్ టైటాన్స్ కూడా గతేడాది పటిష్టంగా ఆడి లీగ్ దశలో మూడో స్థానంలో నిలిచింది. అయితే, ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ చేతిలో 20 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టాస్ గెలిచిన అనంతరం పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ, "మేము ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాం. ఛేజింగ్ చేయడం ద్వారా లక్ష్యంపై స్పష్టమైన అవగాహన ఉంటుందని నేను నమ్ముతున్నాను. ఇక్కడ జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లలో కూడా ఎంత పెద్ద స్కోరునైనా సులభంగా ఛేదించారు. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను. గత సీజన్ మాకు అద్భుతంగా సాగింది, కానీ మేము వర్తమానంలో ఉండాలి. మా అత్యుత్తమ క్రికెట్ ఆడటంపై దృష్టి పెడతాం" అని తెలిపాడు. కూపర్, స్టోయినిస్, బార్ట్‌లెట్, మార్కో యాన్సెన్ తమ నలుగురు విదేశీ ఆటగాళ్లని వెల్లడించాడు. మరోవైపు, గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ, "గత రెండు రోజులుగా వర్షం పడుతున్నా పిచ్ బ్యాటింగ్‌కు చాలా బాగుంది. గతేడాది మాకు మంచి సీజన్ గడిచింది. గ్లెన్, అశోక్ శర్మ అరంగేట్రం చేస్తున్నారు. జోస్ బట్లర్ ఎంతో అనుభవజ్ఞుడైన ఆటగాడు, ఈ ఏడాది మాకు అద్భుతంగా ఆడతాడని నమ్మకం ఉంది" అని అన్నాడు. జోస్, గ్లెన్, రషీద్, రబాడ తమ విదేశీ ఆటగాళ్లని పేర్కొన్నాడు. ఐపీఎల్ చరిత్రలో ఈ రెండు జట్లు ఇప్పటివరకు ఆరుసార్లు తలపడగా, చెరో మూడు విజయాలతో సమంగా నిలిచాయి.

పంజాబ్ కింగ్స్: ప్రభ్‌సిమ్రన్ సింగ్ (వికెట్ కీపర్), కూపర్ కానలీ, శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), నేహాల్ వధేరా, శశాంక్ సింగ్, మార్కస్ స్టోయినిస్, మార్కో యాన్సెన్, జేవియర్ బార్ట్‌లెట్, విజయ్‌కుమార్ వైశాఖ్, అర్ష్‌దీప్ సింగ్, యుజువేంద్ర చాహల్. ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్స్: ప్రియాంశ్ ఆర్య, హర్‌ప్రీత్ బ్రార్, ప్రవీణ్ దూబే, విష్ణు వినోద్, సూర్యాంశ్ షెడ్గే.

గుజరాత్ టైటాన్స్: సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), జోస్ బట్లర్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, గ్లెన్ ఫిలిప్స్, ఎం. షారుఖ్ ఖాన్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, కగిసో రబాడ, అశోక్ శర్మ, మహమ్మద్ సిరాజ్.

ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్స్: ప్రసిద్ధ్ కృష్ణ, జాసన్ హోల్డర్, జయంత్ యాదవ్, మానవ్ సుతార్, కుమార్ కుశాగ్ర.

# పాక్ క్రికెటర్లకు కొత్త రూల్.. రాజకీయ పోస్టులు పెడితే కోటి ఫైన్!

పాకిస్థాన్ ఫాస్ట్ బౌలర్ నసీం షాకు ఆ దేశ క్రికెట్ బోర్డు (పీసీబీ) భారీ జరిమానా విధించింది. పంజాబ్ ముఖ్యమంత్రి మరియం నవాజ్‌పై సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్ట్ చేసినందుకు గానూ అతడికి 72,000 అమెరికన్ డాలర్లు (పాకిస్థాన్ కరెన్సీలో సుమారు రూ. 2 కోట్లు) ఫైన్ వేసింది. ఈ ఘటన నేపథ్యంలో, కేంద్ర కాంట్రాక్టులో ఉన్న ఆటగాళ్లందరికీ పీసీబీ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఇకపై రాజకీయపరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. వివరాల్లోకి వెళితే... ఇటీవల పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్) 2026 ప్రారంభ మ్యాచ్‌కు పంజాబ్ సీఎం మరియం నవాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కుమార్తె, ప్రస్తుత ప్రధాని షెహబాజ్ షరీఫ్ కు కూతురు వరుస అవుతుంది. అయితే, నసీం షా సోషల్ మీడియాలో "గడాఫీ స్టేడియంలో ఆమెకు రాణికి ఇచ్చినంత గౌరవం ఎందుకు ఇస్తున్నారు?" అని వ్యంగ్యంగా పోస్ట్ చేశాడు. గల్ఫ్ యుద్ధం కారణంగా దేశంలో నెలకొన్న సంక్షోభం దృష్ట్యా ప్రభుత్వ పొదుపు చర్యల్లో భాగంగా అభిమానులను స్టేడియాల్లోకి అనుమతించని సమయంలో ఒక రాజకీయ నాయకురాలికి ఇంతటి ప్రాధాన్యత ఇవ్వడంపై ఈ పోస్ట్ దుమారం రేపింది. ఈ పోస్ట్‌ను వెంటనే తొలగించి, తన ఖాతా హ్యాక్ అయిందని నసీం షా వివరణ ఇచ్చే ప్రయత్నం చేశాడు. అయితే, ఈ వాదనను పీసీబీ అంగీకరించలేదు. ఈ నెల 27న అతడికి షోకాజ్ నోటీసు జారీ చేసి, విచారణ చేపట్టింది. క్రమశిక్షణ కమిటీ విచారణ అనంతరం సెంట్రల్ కాంట్రాక్ట్ నిబంధనలను, సోషల్ మీడియా మార్గదర్శకాలను ఉల్లంఘించినట్లు తేల్చి రూ. 2 కోట్ల జరిమానా విధించింది. నసీం షా బేషరతుగా క్షమాపణ చెప్పినట్లు బోర్డు తెలిపింది. ఈ ఘటనకు బాధ్యుడిగా అతడి సోషల్ మీడియా సలహాదారుడిని కూడా విధుల నుంచి తొలగించి, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టింది. ఈ నేపథ్యంలో ఆటగాళ్ల సోషల్ మీడియా వినియోగంపై పీసీబీ కఠిన నిబంధనలు తీసుకొచ్చింది. జియో న్యూస్ కథనం ప్రకారం.. ఇకపై బోర్డు మీడియా విభాగం నుంచి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి రాజకీయపరమైన పోస్టులు పెట్టరాదని ఆటగాళ్లకు, వారి మేనేజర్లకు స్పష్టం చేసింది. నిబంధనలు ఉల్లంఘిస్తే కనీసం కోటి రూపాయల జరిమానా విధిస్తామని హెచ్చరించింది. రాజకీయ పోస్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని బోర్డు స్పష్టం చేసింది.




# సీఎస్కే నుంచి వచ్చాక ధోనీతో మాట్లాడలేదు: రవీంద్ర జడేజా




తాను చెన్నై సూపర్ కింగ్స్ నుంచి వెళ్లిపోయిన తర్వాత మహేంద్ర సింగ్ ధోనీతో మాట్లాడలేదని రాజస్థాన్ రాయల్స్ ఆటగాడు రవీంద్ర జడేజా తెలిపాడు. ధోనీ ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ఉంచుతాడని, అందుకే తాను మాట్లాడలేకపోయానని తెలిపాడు. ఐపీఎల్-19లో భాగంగా నిన్న జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ చేతిలో చెన్నై చిత్తయింది. జడేజా రెండు వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించాడు. జడేజా మాట్లాడుతూ, 13 సంవత్సరాల పాటు చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన తాను, ఈసారి అదే జట్టుకు వ్యతిరేకంగా మైదానంలోకి దిగడం కాస్త వింతగా అనిపించిందని అన్నాడు. తాను, ధోనీ కలిసినప్పుడు అన్ని విషయాలపై మాట్లాడుకుంటామని తెలిపాడు. జడేజా రాజస్థాన్ జట్టుతోనే ఐపీఎల్ కెరీర్‌ను ప్రారంభించాడు. ఆ తర్వాత చాలా ఏళ్ల పాటు చెన్నైతో ఉన్నాడు. ఇప్పుడు మళ్లీ రాజస్థాన్ జట్టులోకి వచ్చాడు. చెన్నై ఆటగాళ్లు సర్ఫరాజ్ ఖాన్, శివమ్ దుబేల వికెట్లను జడేజా తీశాడు. శివమ్ దుబే తనకు చాలాకాలంగా తెలుసని, అతడు భారీ షాట్లు ఆడుతాడని జడేజా పేర్కొన్నాడు. అందుకే ఆఫ్ స్టంప్ అవతల బౌలింగ్ చేయడానికి ప్రయత్నించినట్లు చెప్పాడు. గౌహతి పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా ఉందని పేర్కొన్నాడు.

# ఆ కుర్రాడిపై ఒత్తిడి వద్దు.. కానీ కచ్చితంగా ఇండియాకు ఆడతాడు: వైభవ్‌పై అశ్విన్

ఐపీఎల్ 2026లో తన అరంగేట్ర మ్యాచ్‌లోనే విధ్వంసకర ఇన్నింగ్స్‌తో సంచలనం సృష్టించిన 15 ఏళ్ల యువ కెరటం వైభవ్ సూర్యవంశీపై టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల వర్షం కురిపించాడు. అయితే, ఇంత చిన్న వయసులోనే అతడిపై అంచనాలు పెంచి, టీమిండియాలోకి తీసుకురావాలంటూ తొందరపడొద్దని కీలక సూచన చేశాడు. నిన్న గువాహటిలో చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించడానికి వైభవ్ ఆటే కారణమైంది. ఈ మ్యాచ్‌లో తొలుత చెన్నైని 127 పరుగులకే కట్టడి చేసిన రాజస్థాన్, ఛేదనలో వైభవ్ సూర్యవంశీ మెరుపులతో ఆధిపత్యం చెలాయించింది. కేవలం 17 బంతుల్లో 52 పరుగులు చేసిన వైభవ్, అందులో 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి ఐపీఎల్ చరిత్రలోనే మూడో వేగవంతమైన అర్ధశతకాన్ని నమోదు చేశాడు. అతని ధాటికి రాజస్థాన్ పవర్‌ప్లేలోనే వికెట్ నష్టపోకుండా 74 పరుగులు చేసి మ్యాచ్‌ను ఏకపక్షం చేసింది. ఈ ప్రదర్శనపై తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడిన అశ్విన్, వైభవ్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "అతడికి అలాంటి లక్ష్యాలు నిర్దేశించకండి. అతను ఇంకా కుర్రాడు కాదు, ఒక పిల్లాడు. ఎంఎస్ ధోనీ 44 ఏళ్ల వరకు ఆడితే, సూర్యవంశీ 40 ఏళ్ల వరకు ఆడినా.. అతనికి ఇంకా రెండున్నర దశాబ్దాల క్రికెట్ భవిష్యత్తు ఉంది. అతడిని ప్రశాంతంగా వదిలేయండి. సరైన సమయంలో తనే పైకొస్తాడు. టీమిండియాకు ఆడలేనంత స్థాయి ఆటగాడు కాదు. కచ్చితంగా ఏదో ఒక రోజు ఆడతాడు. ఎప్పుడు ఆడతాడనే దాని కోసం మనం కాస్త ఆగాలి. మనకెందుకంత తొందర?" అని అశ్విన్ ప్రశ్నించాడు. వైభవ్ బ్యాటింగ్ తీరును అశ్విన్ ఆకాశానికెత్తాడు. "అతనికి 15 ఏళ్లు నిండాయి. అందుకే 15 బంతుల్లో 50 కొట్టాడు. తన వయసును చూపిస్తున్నాడు. అతను ఎంత అద్భుతమైన ఆటగాడు? అతని బ్యాట్ స్పీడ్ ఎంత వేగంగా ఉంది? అతని దెబ్బకు చెన్నై బౌలర్ల వద్ద సమాధానమే లేదు. ఫీల్డ్‌లో సీఎస్‌కే పూర్తిగా డీలాపడిపోయింది. ఈ ప్రదర్శనతో రాజస్థాన్ రాయల్స్ 'మమ్మల్ని చూడండి, ఈ టోర్నీలో మేం కూడా బలమైన జట్టే' అని చాటి చెప్పింది" అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. వైభవ్ ఔటైన తర్వాత యశస్వి జైస్వాల్ (38 నాటౌట్), కెప్టెన్ రియాన్ పరాగ్ (14 నాటౌట్) మిగతా లాంఛనాన్ని పూర్తి చేశారు. మరో 47 బంతులు మిగిలి ఉండగానే రాజస్థాన్ విజయాన్ని అందుకుని ఈ ఐపీఎల్ సీజన్‌ను ఘనంగా ప్రారంభించింది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం



## ఒకే ఫ్రేమ్‌లో మెగా ఫ్యామిలీ మహిళలు..


## అన్నా లెజినోవా షేర్ చేసిన అరుదైన ఫొటో!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అర్ధాంగి అన్నా లెజినోవా ఇటీవల సోషల్ మీడియాలోకి ప్రవేశించిన సంగతి తెలిసిందే. ఇన్‌స్టాగ్రామ్‌లో ఖాతా తెరిచినప్పటి నుంచి ఆమె మెగా కుటుంబానికి సంబంధించిన పలు అరుదైన ఫొటోలను పంచుకుంటూ అభిమానులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఆమె షేర్ చేసిన ఓ ఫ్యామిలీ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫొటోలో మెగా కుటుంబంలోని మహిళలందరూ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడమే దీనికి కారణం.ఒక కుటుంబ వేడుక సందర్భంగా తీసిన ఈ ఫొటోలో మెగాస్టార్ చిరంజీవి తల్లి అంజనా దేవి, ఆయన భార్య సురేఖ, నాగబాబు అర్ధాంగి పద్మజ, అన్నా లెజినోవా ఉన్నారు. వారితో పాటు చిరంజీవి సోదరీమణులు విజయదుర్గ, మాధవి రావు కూడా ఉన్నారు. మెగా కుటుంబంలోని కోడళ్లు, ఆడపడుచులు ఇలా అందరూ కలిసి ఒకే ఫొటోలో కనిపించడం చాలా అరుదు. ఈ నేపథ్యంలో ఈ ఫొటో నెట్టింట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రాన్ని చూసిన మెగా అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 'మెగా లేడీస్ పవర్ ప్యాక్' అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## 12 రోజుల్లో రూ. 1,390 కోట్లు..

## ధురంధర్–2 సరికొత్త రికార్డులు

ధురందర్–2 చిత్రం వసూళ్ల రికార్డును సృష్టిస్తోంది. 12 రోజుల్లోనే రూ. 1,390 కోట్ల గ్రాస్ వసూళ్లతో టాప్ 4లోకి వచ్చింది. అత్యధిక వసూళ్లు సాధించిన భారతీయ చిత్రాల జాబితాలో రూ. 2,000 కోట్లకు పైగా వసూళ్లతో దంగల్ తొలి స్థానంలో, రూ. 1,810 కోట్ల వసూళ్లతో బాహుబలి–2 రెండో స్థానంలో, రూ. 1,800 కోట్ల వసూళ్లతో పుష్ప–2 మూడో స్థానంలో నిలిచాయి.నిన్నటి వరకు ధురంధర్ రూ. 1,350 కోట్లతో నాలుగో స్థానంలో ఉండగా, ధురంధర్–2 పన్నెండు రోజుల్లో రూ. 1,390 కోట్ల వసూళ్లు సాధించి ఆ చిత్రాన్ని అధిగమించింది. ఈ నెల 19వ తేదీన విడుదలైన ధురంధర్–2 చిత్రం హౌస్ ఫుల్ కలెక్షన్‌లతో దూసుకువెళుతోంది.ధురంధర్–2 గ్రాస్ కలెక్షన్లు భారతదేశంలో రూ. 1,042 కోట్లకు పైగా ఉండగా, ఓవర్సీస్‌లో రూ. 350 కోట్లకు పైగా రాబట్టింది. ప్రపంచవ్యాప్తంగా గ్రాస్ కలెక్షన్లు రూ. 1,392.23 కోట్లుగా ఉన్నాయి. ఇదిలా ఉండగా, కర్ణాటకలో రూ. 100 కోట్లకు పైగా వసూళ్ళు రాబట్టిన తొలి హిందీ సినిమాగా ధురంధర్–2 రికార్డు సృష్టించింది. అంతకుముందు, ధురంధర్ పార్ట్ 1 కేవలం హిందీలోనే విడుదలై రూ. 1,350 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది.





## అందుకే వారిని పట్టించుకోవడం మానేశా: నిహారిక

మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఆమె 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన చిత్రం 'రాకాస'. మానస శర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ–రిలీజ్ ఈవెంట్‌లో నిహారిక తనపై వస్తున్న విమర్శలకు ఘాటుగా సమాధానమిచ్చారు.

నిర్మాతగా కెరీర్ ప్రారంభించినప్పటి నుండి తనపై ఎన్నో విమర్శలు వస్తున్నాయని నిహారిక ఆవేదన వ్యక్తం చేశారు. "నేను ఏం చేసినా తప్పు పట్టేవాళ్లు ఉంటూనే ఉంటారు. 'కమిటీ కుర్రోళ్లు' సినిమాతో 11 మంది కొత్తవాళ్లను పరిచయం చేసినప్పుడు.. ఎందుకు ఇదంతా? తెలిసిన వాళ్లతో సినిమాలు చేయొచ్చు కదా అన్నారు. ఇప్పుడు 'రాకాస' వంటి హై–వోల్టేజ్ వీఎఫ్ఎక్స్ సినిమా చేస్తుంటే... మళ్లీ చిన్న కథలే చేయొచ్చు కదా అని సలహాలు ఇస్తున్నారు. నేనేం చేసినా మాటలు అనేవాళ్లు అంటూనే ఉంటారు, అందుకే వారిని పట్టించుకోవడం మానేశాను" అని ఆమె తెలిపారు. నిర్మాతగా ప్రతి సినిమా తనకు ఒక పాఠమని, నిరంతరం నేర్చుకుంటూనే ఉంటానని నిహారిక తెలిపారు. "నాకు కొణిదెల కుటుంబం ఎంత ముఖ్యమో, నా 'పింక్ ఎలిఫెంట్' టీమ్ కూడా అంతే ముఖ్యం. నేను చేయాలనుకున్నది చేస్తూనే ఉంటాను" అని ధీమా వ్యక్తం చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com